అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 126 | గురువారం 12-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాక్!



- ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు యూఏఈ కంపెనీలకు ఆహ్వానం
- రూ.లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి
- యూఏఈ ఫుడ్ క్లస్టర్‌లో సిలాల్ కంపెనీ
- భాగస్వామ్యానికి సీఎం ఆహ్వానం

2024తో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగింది

-దాడులు, అక్రమాలను దాటుకుని కేడర్ గట్టిగా పోరాడింది
-వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి





కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- రూ.77,101 కోట్లకు పైగా నిధుల కేటాయింపులకు కేంద్రం ఆమోదం
- మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు
- యుగే యుగీన్ భారత్ మ్యూజియం నిర్మాణానికి రూ.3,230 కోట్లు

విద్యాశాఖలో సామర్థ్యాల పెంపు



- ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులకు సింగపూర్‌లో ప్రత్యేక శిక్షణ
- ఆధునిక బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు అంతర్జాతీయ స్థాయి అవగాహన
- ఆరుగురు మంత్రులు, 37 మంది ఉపాధ్యాయులకు శిక్షణతో ప్రయోజనం
- ఉత్తమ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో సింగపూర్ శిక్షణ
- శిక్షణ అనుభవాలను ఇతర ఉపాధ్యాయులతో పంచుకునేలా కార్యాచరణ
- స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా శిక్షణ ఫలాల విస్తరణ
- డిజిటల్ గవర్నెన్స్, రియల్ టైమ్ పాలనలో సింగపూర్ సహకారం
- నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణకు ప్రాధాన్యం
- అమరావతి అభివృద్ధి, ఒప్పందాల అమలుపై సమీక్ష
- సహకారాన్ని మరిన్ని రంగాలకు విస్తరించాలని మంత్రి నారా లోకేష్

ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో అపారమైన అవకాశాలు

-మారిటైమ్ రంగంలోనూ యూఏఈతో కలిసి పనిచేసేందుకు సిద్ధం

-యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో సీఎం చంద్రబాబు



- ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు యూఏఈ కంపెనీలకు ఆహ్వానం
- రూ.లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి
- యూఏఈ ఫుడ్ క్లస్టర్‌లో సిలాల్ కంపెనీ భాగస్వామ్యానికి సీఎం ఆహ్వానం
- వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ఎగుమతులకు విస్తృత అవకాశాలు
- ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి
- మారిటైమ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోనూ పెట్టుబడులకు ఆహ్వానం
- భోగాపురం విమానాశ్రయ నిర్మాణంపై సీఎం చంద్రబాబుకు యూఏఈ మంత్రి ప్రశంసలు
- భారత తూర్పు తీరంలో పెట్టుబడులకు యూఏఈ ఆసక్తి
- ఏపీలో ఫుడ్ క్లస్టర్‌లో పెట్టుబడులకు 12 యూఏఈ కంపెనీల ఆసక్తి
- రొయ్యలు, ఇతర ఆక్వా ఉత్పత్తుల దిగుమతులపై యూఏఈ ప్రతినిధుల పరిశీలన
- ఏపీతో కలిసి వివిధ రంగాల్లో పనిచేసేందుకు సిద్ధమని యూఏఈ వెల్లడి

మిగతా 2లో

విశాఖపట్నం, **సత్యదీపిక ఉదయం**

రాష్ట్రంలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని దుబాయ్-యూఏఈలకు చెందిన వివిధ ప్రముఖ కంపెనీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రాయలసీమకు చెందిన ఫలాలు ఇప్పటికే విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని సీఎం చంద్రబాబు తౌక్ అల్ మర్రి దృష్టికి తెచ్చారు. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. యూఏఈ ఏర్పాటు చేయనున్న ఫుడ్ క్లస్టర్‌లో ఆ దేశానికి చెందిన అగ్రిఫుడ్ కంపెనీ సిలాల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలోని ఏపీ, వ్యవసాయ, ఆహార ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ఎగుమతుల రంగాల్లో పెట్టుబడులకు అపార



ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాం

- వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ సహకరించాలి
- సీఎం చంద్రబాబు

2లో

రూ.632 కోట్లతో ఎత్తిపోతలపథకాల మరమ్మతులు

- జూన్ నాటికి అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అందుబాటులోకి రావాలి
- జలహారతి కార్పొరేషన్ ద్వారా ఎత్తిపోతల పథకాల నిరంతర పర్యవేక్షణ
- మరమ్మతులకు తక్షణమే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశం
- 4,171 ఎకరాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక
- 903.1 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం
- కాలువలపై సౌర, జల విద్యుత్ ఉత్పత్తి అవకాశాల పరిశీలన

వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం
రెండున్నరేళ్లలో 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టుల పూర్తి
సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
ఖరీఫ్ నాటికి 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ పూర్తి చేయాలి
మరమ్మతులతో 7.49 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం



అమరావతి,**సత్యదీపిక ఉదయం** గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రాష్ట్రంలో నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి జూన్ నాటికి వాటి ద్వారా నీరు విడుదల చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఖరీఫ్‌కు పునరుద్ధరణ పరిధిలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల మరమ్మతులన్నీ ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాటి స్థితిగతులను పరిశీలించి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, నిర్వహణ, ఇరిగేషన్ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు.

మిగతా 2లో

కుటుంబ రాజకీయాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యం



- యువతకు 60 శాతం అవకాశాలు
- అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం
- పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ)ని ప్రకటించిన విజయసాయిరెడ్డి

నేషనల్ క్లీన్ సిటీ కేటగిరీలో విజయవాడకు అవార్డు

- విజయవాడకు జాతీయస్థాయిలో మూడో ర్యాంకు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నారాయణ, అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు ఆరు
- పురస్కారాలు.. విశాఖకు మొదటి ర్యాంకు,



సింగపూర్ సహకారంతో విద్యాశాఖలో సామర్థ్యాల పెంపు

అమరావతి, : సింగపూర్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర విద్యాశాఖలో అమలు చేస్తున్న సామర్థ్యాల పెంపు కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, ఈ సహకారాన్ని మరిన్ని రంగాలకు విస్తరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతుల్లో శిక్షణతో పాటు ప్రభుత్వ అధికారులకు నాయకత్వ నైపుణ్యాలు, డిజిటల్ గవర్నెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో సింగపూర్ అనుభవాన్ని వినియోగించుకోవాలని ఆకాంక్షించారురాజధాని అమరావతిలోని ఏపీసీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం సింగపూర్--ఆంధ్రప్రదేశ్ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టాండింగ్ కమిటీ మూడో సమావేశం జరిగింది. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బృందం సింగపూర్ ప్రతినిధులతో సమావేశమైంది. అమరావతిని ఆధునిక, సమగ్ర, సుస్థిర రాజధాని నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్, సింగపూర్ ప్రభుత్వాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలోని అంశాల అమలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత రెండు సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మంత్రులు, 37 మంది ఉపాధ్యాయులకు సింగపూర్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఇందుకు సింగపూర్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని వేసవి సెలవుల్లో సింగపూర్‌కు పంపించి అంతర్జాతీయ స్థాయి బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని, నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులను రాష్ట్రంలోని ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవాలన్నారు. ఇందుకోసం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వేదికగా ఉపయోగించుకోవాలని, సింగపూర్ శిక్షణ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

విద్యాశాఖలో సామర్థ్యాల పెంపు కార్యక్రమాలను మార్గదర్శకత్వం, దిశానిర్దేశం , పరిపాలన అనే మూడు ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేయాలని మంత్రి పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాలు కేవలం కొద్దిమందికే పరిమితం కాకుండా విద్యావ్యవస్థ మొత్తానికి ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని సూచించారు.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్, సమీకృత డిజిటల్ వేదికల రూపకల్పన, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నిర్వహణ, డేటా ఆధారిత నిర్ణయాల విషయంలో సింగపూర్ సహకారాన్ని వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఈ రంగాల్లో సహకారం అందించేందుకు సింగపూర్ సిద్ధంగా ఉన్నప్పటికీ, రాష్ట్రంలో వరుస తుఫానుల కారణంగా కొన్ని కార్యక్రమాల అమలులో జాప్యం జరిగిందని వివరించారు. ఆ అవరోధాలను అధిగమించి ప్రతిపాదిత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాల్లో రెండు ప్రభుత్వాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై సింగపూర్ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ పరిపాలన, నాయకత్వ శిక్షణ వంటి రంగాల్లో సహకారానికి సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధి బృందానికి గన్ సియో హువాంగ్ నేతృత్వం వహించగా సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖలకు చెందిన ప్రతినిధులతో పాటు డాక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్ (సీనియర్ డైరెక్టర్, దక్షిణాసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా విభాగం), ఫెయిన్ యీ (డైరెక్టర్--ఇండియా), లిమ్ చీ కియా (డిప్యూటీ డైరెక్టర్), ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హో చీ హిన్, రీజినల్ డైరెక్టర్ జెసీ ఎన్జీ, చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ విలియం చిక్, న్యూఢిల్లీలోని సింగపూర్ డిప్యూటీ హై కమిషనర్ సుమయా బకావి, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ప్రతినిధి రీమస్ లియు, కాన్సుల్ శామ్యూల్ లోహ్, ఫస్ట్ సెక్రటరీ జోషువా హెచ్‌సీ లిమ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ రాజకీయాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యం

విజయవాడ, భీమోదయం: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) పేరుతో నూతన రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. విజయవాడలోని ఏ-1 కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం 11 గంటల 11 నిమిషాలకు నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరు, జెండా, అజెండాను ఆవిష్కరించారు. పార్టీ జెండాను తెలుపు, కాషాయ రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రాన్ని ఏర్పాటు చేశారు. పార్టీని సంక్షిప్తంగా పీఆర్పీ గా పిలవనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ ఆధారిత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ పనిచేస్తుందని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజకీయాల్లో యువతకు 60 శాతం అవకాశాలు కల్పిస్తామని, నాయకత్వ బాధ్యతలు చేపట్టేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి, వ్యవసాయం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, ప్రజల ఆదాయాలు మెరుగుపరిచే చర్యలు తమ పార్టీ ప్రాధాన్య అంశాలని వివరించారు.

రాయలసీమ పౌరుషం, ఆత్మగౌరవాన్ని కాపాడుతూనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ం

ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో అపారమైన అవకాశాలు

అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. చిత్తూరు జిల్లాలో దుబాయికి చెందిన ఫ్లోర్‌మాస్టర్ పరిశ్రమ గ్రౌండింగ్ విషయం కూడా ఇరువురి మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఫుడ్ క్లస్టర్ లో త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈ మంత్రి తౌక్ మర్రిని కోరారు. అలాగే మారిటైమ్, ఏరో స్పేస్, డిఫెన్స్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూఏఈతో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉంది:

ఏపీలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉందని యుఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ అల్ తౌక్ మర్రి ముఖ్యమంత్రితో అన్నారు. సుందరమైన విమానాశ్రయాన్ని ఏపీలో నిర్మించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. భారత తూర్పు తీరంలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తిగా ఉందని.. తమ దేశ పెట్టుబడులకు ఏపీ కీలక ప్రాంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీకి బ్లూచిప్ కంపెనీలు, గూగుల్ లాంటి డేటా సెంటర్లు రావటం శుభపరిణామం అని అన్నారు. పెట్టుబడులను రాబట్టే విషయంలో ఏపీకి ఉన్న సామర్థ్యం ఏమిటో తెలుస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రొయ్యలతో పాటు ఇతర ఆక్వా ఉత్పత్తుల దిగుమతులపై ఆలోచన చేస్తున్నట్టు యూఏఈ ప్రతినిధి బృందం తెలిపింది.

ఏపీలో పెట్టనున్న ఫుడ్ క్లస్టర్ లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన మరో 12 కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని సీఎంకు వివరించారు. ఈ భేటీలో యూఏఈకి చెందిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

2024తో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగింది

తాడేపల్లి, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలు జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు కలిశారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల తీరు, ఎన్నికల సందర్భంగా ఎదురైన పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్ కసితో, గట్టిగా పోరాడిందని వైయస్ జగన్ అన్నారు. 2024 ఎన్నికలతో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగిందని వైయస్ జగన్ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు జరిగినప్పటికీ ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా జరిగి ఉంటే వైయస్ఆర్‌సీపీకి అనుకూలంగా మరింత భారీ ఓటింగ్ నమోదయ్యేదని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమాలను ప్రజలంతా చూశారని, వారికి కూడా పరిస్థితులు బాగా అర్థమయ్యాయని వైయస్ జగన్ అన్నారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త పద్ధతులను తీసుకొచ్చారని, వైయస్ఆర్‌సీపీ విజయాలు సాధించిన చోట కూడా ఫలితాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో స్థానిక ఎన్నికలపై వైయస్ఆర్‌సీపీపై నిందలు మోపి, ఇప్పుడు జరిగిన అరాచకాలను సమర్థించుకోవడం విడ్డూరమన్నారు. పార్టీ నాయకులు తమ రాజకీయ జీవితంలో ఇలాంటి ఎన్నికల అక్రమాలను ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రాల్లో ఏజెంట్లకు బదులు బౌన్సర్లను ఏర్పాటు చేశారని, అభ్యర్థుల బంధువులను కిడ్నాప్ చేసి నామినేషన్ల ఉపసంహరణకు ఒత్తిడి తెచ్చారని తెలిపారు. లెక్కింపు సమయంలో చెల్లని ఓట్ల పేరుతో వైయస్ఆర్‌సీపీ ఓట్లు తొలగించడం, కరెంటు ఆపి ఫలితాలను తారుమారు చేయడం, వైయస్ఆర్‌సీపీ గెలిచిన చోట పదేపదే రీకౌంటింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలు జరిగాయని నాయకులు తెలిపారు.

వైయస్ఆర్‌సీపీ కోరిన చోట రీకౌంటింగ్ చేయకుండా, అధికార పార్టీకి అనుకూలంగా అదనపు బ్యాలెట్ పేపర్లు ఇచ్చి గెలిపించేలా అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. దాడులు, అక్రమాలు ఎన్ని ఎదురైనా వైయస్ఆర్‌సీపీ కేడర్ వెనక్కి తగ్గకుండా పోరాడిందని, ఈ ఎన్నికల్లో చంద్రబాబు చేయించిన దాడుల కారణంగా గ్రామ గ్రామానా బాధితులు ఉన్నారని నాయకులు వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు, పథకాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో మొత్తం రూ.77,101 కోట్లకు పైగా నిధుల కేటాయింపులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ఢిల్లీలో యుగే యుగీన్ భారత్ మ్యూజియం నిర్మాణం, నోయిడా-గ్రేటర్ నోయిడా మెట్రో విస్తరణ, ఎరువుల సబ్సిడీ, సూక్ష్మ పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ వంటి అంశాలు ఉన్నాయి.సాక్షి కార్టూన్ల సంచిక

నోయిడా మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్

నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఆక్వా లైన్ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా సెక్టార్-51 నుంచి గ్రేటర్ నోయిడా సెక్టార్-04 వరకు మొత్తం 8.449 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో కారిడార్ నిర్మించనున్నారు. ఈ మార్గంలో ఐదు ఎలివేటెడ్ మెట్రో స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.ఇక ఈ విస్తరణ పూర్తయితే నోయిడా, గ్రేటర్ నోయిడా పరిధిలోని మొత్తం మెట్రో నెట్‌వర్క్ 71.878 కిలోమీటర్లకు చేరుకోనుంది. నోయిడా సెక్టార్-61 వద్ద బ్లూ లైన్ మెట్రోతో ఇంటర్‌చేంజ్ సదుపాయం అందుబాటులోకి రానుంది. దీంతో ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం ఉంటుంది.

నేషనల్ క్లీన్ సిటీ కేటగిరీలో

విజయవాడకు అవార్డు

న్యూఢిల్లీ, విజయవాడ నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో మరోసారి జాతీయస్థాయి గుర్తింపు లభించింది. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 పురస్కారాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరు నగరాలు, పట్టణాలు వివిధ కేటగిరీల్లో అవార్డులు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఇందులో విజయవాడకు జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ సిటీగా మూడవ ర్యాంకు వచ్చిందని, విశాఖపట్నంకు 10 లక్షలు అంతకంటే ఎక్కువగా ఉన్న జనాభా కేటగిరీలో మొదటి ర్యాంకు వచ్చిందని, గుంటూరు 3 లక్షల నుండి 10 లక్షలు జనాభా కేటగిరిలో మూడవ ర్యాంకు వచ్చిందని, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత,వ్యర్థాల సమర్థ నిర్వహణ, గతంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో సూపర్ స్వచ్ఛ లీగ్ పురస్కారం అందుకున్న విజయవాడ, 2025-26లోనూ అదే ప్రతిష్టాత్మక కేటగిరీలో అవార్డును సాధించడం విశేషమని పేర్కొన్నారు.

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాక్!

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాకిచ్చింది. వచ్చే మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోర్టులో హాజరు పరచాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా, శంషాబాద్ ఎమ్మార్వోను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా కోర్టులో హాజరుపరచాలని స్పష్టం చేసింది.సాక్షి కార్టూన్ల సంచికన్యాయస్థానం ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు సమన్లు జారీ చేసినప్పటికీ విచారణకు గైర్హాజరైన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, శంషాబాద్ ఎమ్మార్వోల వ్యవహారంపై న్యాయస్థానం తప్పుబట్టింది. వారి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థన పిటిషన్లను తోసిపుచ్చింది. 2024 సంవత్సరంలో శంషాబాద్ పరిధిలోని ఒక వివాదాస్పద భూమికి సంబంధించి హైకోర్టు ముందస్తు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆ ఉత్తర్వులను లెక్కచేయకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు ఆ భూమి వద్దకు భారీగా తరలివెళ్లారు. అక్కడ ఉన్న నిర్మాణాలను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయడమే కాకుండా, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఇది ప్రభుత్వ భూమి అంటూ అధికారిక బోర్డులను కూడా పాతారు.కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉండగా ఇలా బోర్డు ఏర్పాటు చేయడంపై పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి గతంలోనే హైడ్రా కమిషనర్, రెవెన్యూ అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ కావడంతో పాటు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశాలు వెలువడ్డాయి.ఇవాళ జరిగిన విచారణకు సంబంధిత అధికారులు హాజరు కాకపోవడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. చేయాల్సిన అధికారులే స్వయంగా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాం

విశాఖపట్నం,ఆవిష్కరణలు, పరిశోధన, సృజనాత్మకతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, రాష్ట్రంలోని స్టార్టప్‌లు-పారిశ్రామికవేత్తలకు మేధో సంపత్తి హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్(విపో) డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్‌తో సమావేశమయ్యారు. గురువారం నుంచి రెండు రోజుల పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకున్నారు. నోవోటెల్ హోటల్లో వరుస సమావేశాలు నిర్వహించారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు విపో డీజీతో భేటీ అయ్యారు. విపో--ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఏర్పాటు, భాగస్వామ్య కార్యక్రమం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమలకు మేధో సంపత్తి హక్కులు (ఐపీఆర్), పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్లు, సాంకేతిక పరిజ్ఞాన పరిరక్షణపై శిక్షణ అందించే అవకాశాలను చర్చించారు. రాష్ట్రంలోని చేనేత, హస్తకళలు, స్థానిక ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు (జిఐ టాగ్) సాధించడం, ఇప్పటికే గుర్తింపు పొందిన ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ, వాటి నాణ్యత-బ్రాండింగ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే అంశాలపై విపో సహకారాన్ని ముఖ్యమంత్రి కోరారు.

రూ.632 కోట్లతో ఎత్తిపోతల పథకాల మరమ్మతులు

జలహారతి కార్పొరేషన్ ద్వారా నిరంతర పర్యవేక్షణ:

రాష్ట్రంలో 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. వీటి పునరుద్ధరణ ద్వారా 7.49 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీటి సదుపాయం కల్పించవచ్చని తెలిపారు. ఇక ఎత్తిపోతల పథకాల నిర్వహణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణ బాధ్యతను జలహారతి కార్పొరేషన్ ద్వారా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం కార్పొరేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదంటే సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. మరమ్మతుల కోసం అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన పూర్తి చేసిన వెంటనే టెండర్లు పిలవాలని, ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని సీఎం సూచించారు. వచ్చే జూన్ నాటికి అన్ని ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు.

ఇరిగేషన్ భూముల్లో 903.1 మెగావాట్ల సౌర విద్యుత్:

జలవనరుల శాఖ పరిధిలో అందుబాటులో ఉన్న 5,565 ఎకరాల భూమిలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు 4,061 ఎకరాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటి ద్వారా 877.3 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో 84 ప్రాంతాలను గుర్తించగా, వాటిలో 110 ఎకరాలను సౌర విద్యుత్ ప్లాంట్లకు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. దీని ద్వారా 25.8 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. మొత్తంగా 4,171 ఎకరాల భూమిని సౌర విద్యుత్ ప్లాంట్లకు వినియోగించడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అధికారులు వివరించారు. కేవలం భూములకే పరిమితం కాకుండా కాలువలపై కూడా సౌర విద్యుత్, జలవిద్యుత్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించడంతో పాటు మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయడం ద్వారా ఆదాయం పొందే విధానాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. రవాణా, విద్యుత్ ఉత్పత్తి, సౌర విద్యుత్, వ్యవసాయ రంగాలను అనుసంధానం చేయడం ద్వారా సంపద సృష్టికి అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం:

రంగంలోనూ వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల్లో ఉన్న విధంగానే సాగునీటి రంగంలోనూ నియంత్రణ వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గంగా-కావేరి అనుసంధానం వంటి భారీ ప్రాజెక్టుల ద్వారా రవాణా, విద్యుత్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు నీటి వనరులను అందుబాటులోకి తీసుకురావచ్చని, ఆయా రంగాలకు నీటి వినియోగంపై రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని సీఎం అన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించిన అనకాపల్లి జిల్లా పోలీసులు

ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, నవంబర్ :11
(సత్యదీపిక ఉదయం బ్యూరో)
అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. 1888 నవంబర్ 11న జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, రచయిత మరియు పాత్రికేయుడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు, దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం ఆయన అవిరళ కృషి చేశారని తెలిపారు.స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన, దేశ విద్యావ్యవస్థకు బలమైన పునాదులు వేశారని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సాంకేతిక విద్యా విస్తరణలో ఆయన పోషించిన కీలక పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. విద్యారంగానికి ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా 'జాతీయ విద్యా దినోత్సవం'గా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం 1992లో మరణానంతరం అత్యున్నత 'భారతరత్న' పురస్కారంతో గౌరవించిందని, ఆయన దేశభక్తి, విద్యా దృక్పథం మరియు జాతీయ సమైక్యతా భావం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, డీఎస్పీలు వి.బాబ్జి రావు, డి.హరి రాజు, సీఐలు బాల సూర్యారావు, లక్ష్మి, సతీష్ కుమార్, సురేష్, రమణయ్య, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పర్యావరణానికి పొంచివున్న పెనుముప్పు



నవంబర్ 11, సఖినేటిపల్లి (సత్యదీపిక ఉదయం) పచ్చదనానికి మారుపేరైన కోనసీమ సైక్లోన్ అర్నాబ్ మురసు ఇలా వరుస తుఫానుల తరువాత ఒక్కసారిగా పచ్చదనం మాయమై ఒక్కసారిగా నగ్నంగా అందవిహీనంగా కనిపిస్తుంది. వరదలు, తుఫాన్లు రావడానికి ప్రధాన కారణం మనం ప్రకృతిని సర్వనాశనం చేయడం వలన అన్న సంగతి ఇప్పటికీ గుర్తించకపోతే రాబోయే భావితరాలకు ప్రకృతి అంటే ఏమిటో కూడా తెలియకుండా ఉంటుంది. కృత్రిమమైన ప్లాస్టిక్ జీవితాలు జీవిస్తారు. ప్లాస్టిక్ తిని బతుకుతారు. మన కళ్ళ ఎదుట ఎన్నో కాలువలు చెత్తతో నిండి అదృశ్యమైపోయాయి. సఖినేటిపల్లిలోఎంతో వెడల్పు గా ఉండే పెద్ద కాలువ గన్నవరం కాలువను అడ్డమైన చెత్తతో నింపి మురికి కాలువగా మార్చేశారు. కాలువలన్నీ ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ సంచుల్లో నింపిన చెత్త మరియు వ్యర్థాలతో నీటి ప్రవాహానికి అడ్డుపడిపోతున్నాయి. చెత్త ఎక్కువగా పేరుకు పోతుంది. ప్రభుత్వ నిర్వహణ అంతంత మాత్రమే సఖినేటిపల్లి లాకుల దగ్గర వచ్చే దుర్గంధం మాటల్లో చెప్పలేము. అక్కడ నీరు బ్లాక్ అయి చెత్త మాత్రమే కాదు జంతువుల మృత కళేబరాలు, అప్పుడప్పుడు మానవ కళేబరాల నుండి వచ్చే దుర్గంధం భయంకరంగా వుంది. ఇదంతా ఏదో ఒక రోజున ఈ ప్రాంత ప్రజలపై ప్రభావం చూపకమానదు. పెద్ద పెట్టున రోగాలు పెల్లుబికి మన ఊరికి పిల్లల ప్రాణాలకే ముప్పు వాటిల్లే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భారతదేశంలో పరిశుభ్రత అనే స్పృహ సహజంగానే ఉండదు. కోనసీమ ప్రాంతంలో ఇది చాలా ఎక్కువ. ప్రతి పాఠశాలలో పిల్లలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ప్రత్యేక శ్రద్ధతో వారికి నేర్పించాలి. పరిశుభ్రత పట్ల ఒక సామాజిక స్పృహను సృష్టించాలి. కాలువల్లో చెత్త పడేసే వారికి కఠిన శిక్షలు విధించాలి. కాలుష్యాన్ని అదుపు చేయని పక్షములో 'భావితరాలు' అనే మాట కూడా ఉండదు. పరిణామాలు ఊహించలేం జాగ్రత్త పడదాం పర్యావరణా న్ని మన అందమైన ప్రకృతిని కాపాడుకోవడానికి అందరం నడుము బిగిద్దాం.

గంజాయి అక్రమ రవాణాదారుడిపై పీఐటీ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు -

విశాఖ సెంట్రల్ జైలుకు తరలింపు



అనకాపల్లి నవంబర్ :11
(సత్యదీపిక ఉదయం బ్యూరో)
చోడవరం, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సిఫార్సుల మేరకు, మరియు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు పర్యవేక్షణలో చోడవరం సీఐ పి.అప్పలరాజు, ఎన్.డి.పి.ఎస్ సెల్ రమేష్ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న పాత నేరస్తుడిపై పీఐటీ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ ప్రయోగించి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది.నిందితుడి జయవరపు కిరణ్ సాయి (21 సంవత్సరాలు తండ్రి: మాణిక్యాల రావు, నివాసం: డోర్ నెం. 3-3-6, సిటిజన్ కాలనీ, గాంధీగ్రామం, చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా నిందితుడు జయవరపు కిరణ్ సాయి తన అనుచరులతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం మరియు ఒడిశా నుండి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి, అనకాపల్లి మరియు పరిసర ప్రాంతాలలో నిల్వ చేస్తూ, విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నాడు. ఇతనిపై నమోదైన ప్రధాన కేసుల వివరాలు
ఎ.కోడూరు పోలీస్ స్టేషన్ 26.01.2026న ఆనందపురం గ్రామం శివారులో 8 కిలోల గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డాడు చీడికాడ పోలీస్ స్టేషన్‌లి 08.10.2024న వరాహపురం జంక్షన్ వద్ద 15 కిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు చిక్కాడు.దువ్వాడ పోలీస్ స్టేషన్ ఎన్.డి.పి.ఎస్ చట్టం సెక్షన్ కింద నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు రూ.10,000/- జరిమానా విధించింది.
ఎన్ని కేసులు నమోదైనప్పటికీ నిందితుడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో, గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు చోడవరం సీఐ సమర్పించిన నివేదిక ఆధారంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీనిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (రెవెన్యూ-ఎక్సైజ్ శాఖ ద్వారా పీఐటీ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ 1988, సెక్షన్ 3(1) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ ఉత్తర్వుల మేరకు చోడవరం సీఐ పి.అప్పలరాజు మరియు ఎన్.డి.పి.ఎస్ సెల్ సీఐ రమేష్ బృందం నిందితుడు జయవరపు కిరణ్ సాయిని అదుపులోకి తీసుకుని, విశాఖపట్నం సెంట్రల్ జైలులో నిర్బంధించారు. జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై ఇలాగే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం...

అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



కొత్తపేట, నవంబర్11.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశపు తొలి విద్యా శాఖామంత్రిగా దేశంలో విద్యారంగ అభివృద్ధికి అబుల్ కలాం ఆజాద్ పునాదులు వేసారన్నారు. ఆయన దూరదృష్టి ఫలితంగా భారతదేశంలో విద్యాభివృద్ధి నేడు ఇంత ఉన్నత స్థాయికి చేరిందని కొనియాడారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు.

కనులపండువగా అయ్యప్ప స్వామి వారి బంగారు రథోత్సవం

పురవీధుల్లో మార్మోగిన శరణుఘోష



నర్సాపురం నవంబర్ 11 సత్య దీపిక ఉదయం విలేకరి.
నరసాపురం అయ్యప్ప స్వామి కుల వీధులలో భక్తులకు కనువిందు చేశారు. భారీ డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మేళాలతో ఘనంగా శోభాయాత్ర
నరసాపురం పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. బంగారు రథంపై కొలువుదీరిన అయ్యప్ప స్వామి వారిని దర్శించుకోవడానికి పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు
శోభాయాత్ర విశేషాలు:ఆకట్టుకున్న ప్రదర్శనలు: స్వామి వారి ఊరేగింపు ముందు బ్యాండ్ మేళాలు, డప్పు వాయిద్యాలు, డమారాల తాళాలు, కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
శరణుఘోష: అయ్యప్ప మాలధారులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ చేసిన శరణుఘోషతో నరసాపురం పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.
భక్తుల నీరాజనం: ఊరేగింపు సాగిన మార్గంలో అడుగడుగునా భక్తులు స్వామి వారికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి తమ భక్తిని చాటుకున్నారు
ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గురుస్వాములు, మాలధారులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై స్టేజ్--1, స్టేజ్--2 అధికారులకు శిక్షణ ఆర్డీవో దాసిరాజు



నర్సాపురం నవంబర్ 11 సత్య దీపిక ఉదయం విలేఖరి.
నరసాపురం: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్టేజ్--1 మరియు స్టేజ్--2 అధికారులకు నరసాపురంలోని వై.ఎన్. కళాశాలలో నిర్వహించిన ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు ఎమ్మార్వో నాగార్జున తదితర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఎన్నికల విధి విధానాలు, ఎన్నికల నిర్వహణలో అధికారుల బాధ్యతలు, పోలింగ్ ప్రక్రియ, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆర్డీవో దాసిరాజు ఎమ్మార్వో నాగార్జున అధికారులకు సూచించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

చర్చి బాత్రూం కొరకు సహాయం అందించిన అన్నేపాగ పవన్ కార్తీక్



ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, మంగోలు (సత్య దీపిక ఉదయం)సకల జనుల ప్రార్ధన మందిరం, పాస్టర్ అన్నే పాగ ఏసు పాదం గారి చర్చి నందున ,చర్చి నిర్మించిన దగ్గరనుంచి బాత్రూం లేక పోవడం చాలా బాధాకరం సోచనీయం.. ఆర్థిక సమస్యల వల్ల వేరే సమస్యల వల్ల బాత్రూం కట్టుకోలేకపోవడం జరుగుతుంది.. చర్చికి వస్తున్న చర్చి సభ్యులు స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి.. నియోజవర్గ నాయకులు అన్నేపాగ పవన్ కార్తీక్ ముందుకు వచ్చి పాస్టర్ గారి చర్చి మెంబర్స్ సహకారంతో.. చర్చి బాత్రూం నిర్మాణానికి సాయపడ్డారు.. ఈ సందర్భంగా వారు చర్చిలు ఏ ప్రదేశంలో ఉన్న ఇటువంటి బాత్రూం లేవడం కానీ, ఇతర సమస్యలు ఉన్న పవన్ కార్తీక్ వారిని సంప్రదించాలని కోరారు . వీశీఎఅశ్రీవ అశీ - 9205220495

మల్లవరం సర్పంచ్ బరిలో కూటమి అభ్యర్థిగా పోటీకి సిద్ధమైన పులకండం ఆది విష్ణు శేషు



నర్సాపురం నవంబర్ 11 సత్య దీపిక ఉదయం విలేకరి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిష్టానం ఆదేశిస్తే, కూటమి ప్రభుత్వం తరపున మల్లవరం గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు పులకండం ఆది విష్ణు శేషు ప్రకటించారు. గ్రామంలో సుపరిచిత నాయకుడు: గతంలో మల్లవరం ఉప సర్పంచ్‌గా, ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా పనిచేసి గ్రామ ప్రజలందరికీ సుపరిచితుడిగా పేరు తెచ్చుకున్నారు ప్రజా సేవలో నిబద్ధత: పదవిలో ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన చేసిన కృషికి స్థానికులలో మంచి ఆదరణ ఉంది.కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలనే లక్ష్యంతో, అధిష్టానం అవకాశం కల్పిస్తే విజయం సాధించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని పులకండం ఆది విష్ణు శేషు ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వానపల్లి విద్యార్థిని.



కొత్తపేట, నవంబర్11.
(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
కొత్తపేట మండలం వానపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కోనాల స్నేహలత రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీ లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వరరావు తెలి పారు. ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లా స్థాయిలో కాకినాడ జిల్లా క్రీడా ప్రాంగణం నందు జరిగిన ఎంపికలో ఖోఖో అండర్ -14 విభాగం నందు స్నేహలత ఎంపికైందన్నారు.ఈ నెల 21 నుండి 23 వరకు, ఏలూరు జిల్లా పూళ్ళ లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటుందన్నారు . విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. వెంకట రమణ, అగ్ని కుమార్ ను విద్యాకమిటి చైర్మన్ ఎ. శ్రీ నివాసరావు అభినందించారు.

నర్సాపురం రైతు బజార్‌లో రాయితీ ధరకే ఉల్లిపాయల పంపిణీ. తాసిల్దార్ నాగార్జున.

నర్సాపురం నవంబర్ 11 సత్య దీపిక ఉదయం విలేకరి.
నరసాపురంలోసామాన్య ప్రజలకు పెరిగిన ఉల్లిపాయల ధరల నుండి ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తాసిల్దార్ నాగార్జున తెలిపారు ఇందులో భాగంగా నర్సాపురం రైతు బజార్‌లో మార్కెట్ యార్డ్ సిబ్బంది ఆధ్వర్యంలో రాయితీపై ఉల్లిపాయల విక్రయాలను ప్రారంభించారు
విక్రయాల వివరాలు:
లి ధర: కేజీ ఉల్లిపాయలు రూ. 35 చొప్పున, రెండు కేజీలు కేవలం రూ. 70/- లకే అందిస్తున్నారు ఉల్లిపాయలు పబ్లిక్ మార్కెట్లో కేజీ 70 రూపాయలు అమ్ముతున్న నైపద్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంది పరిమితి: ప్రతి కుటుంబానికి (ఒక ఆధార్ కార్డుపై) రెండు కేజీల ఉల్లిపాయలు పంపిణీ చేయబడుతున్నాయి.
లి నిబంధన: ఉల్లిపాయలు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలి పర్యవేక్షణ: ఎలాంటి అక్రమాలు జరగకుండా మార్కెట్ యార్డ్ సిబ్బంది మరియు రైతు బజార్ అధికారులు ఈ



పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.
కావున నర్సాపురం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ నాగార్జున సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మారంపూడి మహేష్ మార్కెట్ యార్డ్ అధికారులు ఒక ప్రకటనలో కోరారు

పెచ్చెట్టి వెర్రియ్య ఇకలేరు - తీరని లోటు

పి.గన్నవరం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేఖరి) :పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ పెచ్చెట్టి వెర్రియ్య ఇటీవల అకాలమృతి చెందారు. నెలరోజుల క్రితం వైజాగ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణం చెందారు. ఆయన పార్థివదేహాన్ని ముంగండలో తీసుకువస్తుంటే అశేష జనవాహిని సోకతప్త హృదయాలతో కన్నీరు మున్నీరయ్యారు. వేలమంది అభిమాన సందోహంతో ప్రధాన రహదారులలో అంతిమ యాత్రలో వెర్రియ్య చిత్రపటానికి అడగడుగునా పాలాభిషేకం చేస్తూ ఆయనకు తుది కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు ముంగండ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి కరడుగట్టిన సీనియర్ నాయకునిగా గ్రామానికి సేవలు అందించారు. ఆయన భార్యను ముంగండ గ్రామ సర్పంచిగా, ఎంపీటీసీగా గెలిపించి గ్రామస్తుల సేవలో తరించారు. తను ఉప సర్పంచ్ గా ప్రజా పదవిలోనే కాక, పార్టీ పదవులకు వన్నెతెచ్చారు. ముంగండ గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీలో సభ్యునిగా మరియు శ్రీ ముత్యాలమ్మ తల్లి శుక్రవారం అన్న దాన సేవా సమితి సభ్యునిగా కీలక పాత్ర పోషించి వెలకట్టలేని సేవలు అందించారు. అందరిని కలుపుకుని ప్రయాణం చేస్తూ, గ్రామంలో పిలిస్తే పలికే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. పెచ్చెట్టి వెర్రియ్య మృతి గ్రామానికి తీరనిలోటని



పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పెచ్చెట్టి వారి పాలెం అందరూ తమ కుటుంబంలోని వ్యక్తిగా వెర్రియ్యను చూసుకునేవారు. వారి ఆవేదన గ్రామాన్ని కంటతడి పెట్టించింది. వర్తకులు దుకాణాలు మూసివేసి సంతాపం తెలియజేశారు.

సినిమా న్యూస్

ఇమ్రాన్ హష్మీ, జెనీలియా 'గన్‌మాస్టర్ జి9' ట్రైలర్ విడుదల.!



బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ, వర్సటైల్ నటి జెనీలియా దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గన్‌మాస్టర్ జి9' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా ద్వారా ఇమ్రాన్ హష్మీ మరోసారి తనదైన శైలిలో యాక్షన్ మరియు రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.ప్రముఖ దర్శకుడు ఆదిత్య దత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ హిమేష్ రిషమియా సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు మరియు సంగీతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, జెనీలియా జోడీ మొదటిసారి తెరపై నటిస్తుండటంతో వీరి మధ్య ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అపర్శక్తి ఖురానా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని దీపక్ ముకుట్, హునార్ ముకుట్ మరియు సంగీత అహిర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది.

బాలీవుడ్‌కు దూరమవుతున్న ప్రియాంక చోప్రా..

। గ్లోబల్ స్టార్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జానాస్ మరోసారి భారతీయ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లోకి ఆమె రీ ఎంట్రీ ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'లో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ద్వారా చాలా ఏళ్ల తర్వాత దక్షిణాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆమె.. ఇకపై తెలుగు సినిమాల్లోనూ వరుసగా నటిస్తారా? లేక మళ్లీ హాలీవుడ్ ప్రాజెక్టులకే పరిమితమవుతారా? అన్న ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.



అంతర్జాతీయ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నప్పటికీ 'వారణాసి' వంటి భారీ ప్రాజెక్టుకు ఆమె అంగీకరించడం వెనుక కథలోని ప్రత్యేకత, రాజమౌళి దర్శకత్వ ప్రతిభ, సినిమాకు ఉన్న గ్లోబల్ స్కేల్ ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.ప్రస్తుతం ప్రియాంక చోప్రా తన కెరీర్‌ను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నారు. కేవలం స్టార్ హీరోల సినిమాలు, భారీ బడ్జెట్ ప్రాజెక్టులు అనే కోణంలో కాకుండా.. తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది? కథలో తన పాత్ర ప్రభావం ఎంత? సినిమా అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో టాలీవుడ్ నుంచి ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నటనతో పాటు నిర్మాణ రంగంలోనూ ప్రియాంక చోప్రా తనదైన ముద్ర వేస్తున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ పర్పుల్ పెబుల్ పిక్చర్స్ ద్వారా విభిన్నమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే జాతీయ అవార్డు అందుకున్న మరాఠీ చిత్రం 'వెంటిలేటర్'కు సీక్వెల్‌గా 'వెంటిలేటర్ 2'ను ప్రకటించడం విశేషం.

ప్రియాంక కేవలం హిందీ సినిమాలకే పరిమితం కావాలనే ఆలోచనలో లేరని స్పష్టమవుతోంది. విభిన్న భాషలు, విభిన్న కథలు, విభిన్న ప్రేక్షకులను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె ప్రాజెక్టుల ఎంపికను బట్టి అర్థమవుతోంది.అయితే ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో మళ్లీ ఎప్పుడు నటిస్తారనే ప్రశ్న కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఒకప్పుడు హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా కొనసాగిన ఆమె.. ప్రస్తుతం ఎక్కువగా హాలీవుడ్, అంతర్జాతీయ ప్రాజెక్టులపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో హిందీ సినిమాల్లో ఆమె కనిపించి చాలా కాలమైందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.దీంతో ప్రియాంక ఇకపై బాలీవుడ్ సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇంతియాజ్ అలీ 'ఓ సాథి రే' విడుదల తేదీ ఖరారు!

బాలీవుడ్ దర్శకుడు ఇంతియాజ్ అలీ కొత్త రొమాంటిక్ సిరీస్ 'ఓ సాథి రే' విడుదల తేదీ ఖరారైంది. అదితి రావు హైదరి, అవినాష్ తివారీ, అర్జున్ రాంపాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్ డిసెంబర్ 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. విడాకులు తీసుకోబోతున్న ఒక జంట ప్రయాణంలో ఎదురయ్యే ప్రేమ, అసమానతలు, భావోద్వేగాల సంక్లిష్టతలను ఈ సిరీస్ అత్యద్భుతంగా ఆవిష్కరించనుంది.ఈ ప్రాజెక్ట్‌ను విండో సీట్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఇంతియాజ్ అలీ, మోహిత్ చౌదరి, శిబాశిష్ సర్కార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీనికి ఇంతియాజ్ అలీ సృష్టికర్తగా వ్యవహరించగా, ఆరిఫ్ అలీ దర్శకత్వం వహించారు. ఈ కథ గురించి ఇంతియాజ్ అలీ మాట్లాడుతూ, విడిపోవడానికి సిద్ధమవుతున్న జంట మధ్య కూడా ప్రేమ ఏ విధంగా పెరుగుతుందో ఈ సిరీస్ చూపిస్తుందని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే ఈ సిరీస్‌కు



సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయగా, ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

'దాదా'లో సింగర్‌గా మారిన బాలయ్య.. 'దాదా ధమాకా'లో నందమూరి నటసింహం స్పెషల్ ట్రీట్!



నందమూరి బాలకృష్ణ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. వరుస విజయాలతో జోరు మీదున్న బాలయ్య.. ఇప్పుడు తన తదుపరి చిత్రం 'దాదా'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 24, 2026న క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో సినిమా నుంచి విడుదల కానున్న తొలి పాటకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కేవలం నటించడమే కాకుండా తన గొంతును కూడా వినిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.'దాదా' సినిమా నుంచి నవంబర్ 13, 2026న తొలి పాట 'దాదా ధమాకా' విడుదల కానుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఈ పాటను ఫుల్ మాస్ ఎనర్జీతో రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ పాటలో బాలకృష్ణ తనదైన స్టెల్‌లో స్టెప్పులు వేయనుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. బాలయ్యతో పాటు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి కూడా ఈ పాటలో సందడి చేయనున్నారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

ఘనంగా భగవాన్ బాలయోగి జన్మదిన వేడుకలు



ముమ్మిడివరం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేకరి) : భగవాన్ బాలయోగిస్వర్ల జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం బాలయోగి తపో ఆశ్రమంలో ఉదయం ప్రత్యేక పూజలు చేసి అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు నగర పంచాయితీ చైర్మన్ గుబ్బల గంగ రత్న భవాని చెల్లి అశోక్ సానబోయిన చంటి గుబ్బల వెంకటేశ్వరరావు గుబ్బల రవి కటికదల నాని లతో పాటు పలువురు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 139వ జయంతి వేడుకలు

విద్యా వికాసానికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం: స్టేట్ వక్ఫ్ బోర్డు సభ్యులు హాజీ మకర హుస్సేన్



అమలాపురం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం 15వ వార్డులోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ పాఠశాలలో కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బషీర్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 139వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ వక్ఫ్ బోర్డు సభ్యులు హాజీ మకర హుస్సేన్.. ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ విద్యా వికాసానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన విశేష కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు.విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మోకా వెంకట సుబ్బారావు, అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు,15వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జ్ దండుమేను రూపేష్, స్థానిక నాయకులు కట్టా నాని, జనసేన నాయకులు మొహమ్మద్ మహబూబ్ షరీఫ్, టీడీపీ నాయకులు సాధిక్ హుస్సేన్, భాషా జాన్, అక్బర్ అలీ, జనసేన నాయకులు మొటూరి వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం సత్య ఏజెన్సీస్‌లో రూ.6.77 లక్షల ఎలక్ట్రానిక్ వస్తువుల గోల్‌మాల్ - బ్రాంచ్ మేనేజర్‌పై కేసు నమోదు



అమలాపురం, నవంబర్ 11 (సత్యదీపిక ఉదయం విలేకరి) : స్థానిక సత్య ఏజెన్సీస్ లిమిటెడ్ బ్రాంచ్‌లో సుమారు రూ.6,77,456/- విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలు మాయమైన ఘటనపై అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దేశవ్యాప్తంగా 400కు పైగా శాఖలతో వ్యాపారం నిర్వహిస్తున్న సత్య ఏజెన్సీస్ అమలాపురం బ్రాంచ్‌లో ఇటీవల కంపెనీ అధికారులు భౌతిక స్టాక్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కంప్యూటర్ రికార్డుల్లో స్టాక్ ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, నిజానికి షాపులో లేని 20 రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, కూలర్లను గుర్తించారు. వీటన్నింటి విలువ రూ. 6.77 లక్షలుగా నిర్ధారించారు. స్టాక్ వ్యత్యాసాలపై అధికారులు బ్రాంచ్ మేనేజర్‌ను ప్రశ్నించగా, రెండు మూడు రోజుల్లో సరిచేస్తానని చెప్పిన ఆయన, ఆ తర్వాత విధులకు హాజరుకాకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని పరారయ్యాడు. దీంతో కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పెరిచర్ల గోపి అమలాపురం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏజీఎం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కంపెనీ విధించే సీజనల్ టార్గెట్లను చేరుకోవడానికి సిబ్బంది, మేనేజర్ తమకు తెలిసిన వ్యక్తుల ద్వారా స్టాక్ విక్రయించే క్రమంలో ఈ వ్యత్యాసాలు వచ్చి ఉండవచ్చని స్థానిక సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. అయితే స్టాక్ అసలు ఎలా మాయమైంది, ఇందులో ఇంకా ఎవరి పాత్ర అయినా ఉందా అనే వివరాలు పోలీసు విచారణలో తేలాల్సి ఉంది.







రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

పంచవటి ప్రవేశము

శ్రీరాముడు తన నివాసానికి ఎచ్చట అనువుగా యుంటుందో చెప్పవలసినదిగా అగస్త్యుణ్ణి అడిగాడు. ఇక్కడకు రెండు యోజనముల దూరంలో పంచవటి అనే ప్రదేశం యుంది. నీవు గోదావరీ నదీ తీరంలో పంచవటిలో ఉండు. సీత కూడా బాగా సంతోషిస్తుంది అని చెప్తాడు. రాముడు దశరథుని పుత్రుడు అనగా దశేంద్రియాల నిగ్రహ సాధనచే తీర్చి దిద్దబడిన సాధకుడు. సీత అంటే ప్రకృతి. ఈ ప్రకృతి ఒక్కొక్కసారి ఇంద్రియములను రెచ్చగొట్టే ప్రలోభములోకి నెట్టు తుంది. అలాంటప్పుడు ఆ ఇంద్రియాలను నిగ్రహించి తిరిగి స్వాధీనంలోకి తెచ్చుకోవడం అనేది. ఇంద్రియ వశీకరణలో గొప్ప సాధన. ఈ సాధనలో గొప్ప పట్టు దొరికినపుడే సాధన పూర్తి స్థాయికి చేరినట్లు గోదావరి నదీ తీరం అనగా గో + ద + ఆవరి అనగా ఇంద్రియ వ్యాపారము. ద అనగా ఇచ్చునది, ఆ అనగా అంతటా వ్యాపించునట్టి ఆవరి అనగా ఆవరణము (మాయ) కలది అని అంతరార్థం. గోదావరి నదీ తీరంలో సీత బాగా ఆనందిస్తుంది. అనగా సీత అనగా ప్రకృతి. గోదావరి నదీ తీరంలో అనగా ఇంద్రియ వ్యాపారములు అంతటా వ్యాపించి మాయావరణము కల ప్రకృతిలో ప్రకృతి బాగా వికసించి ఆనంది స్తుంది అని అర్థం. అలాంటి ఇంద్రియ వ్యాపారాలను నీవు జయించిన సాధకుడవు కావున నీకు ఏమి హానీ కలుగదు. కావున గోదావరి నదీ తీరాన "పంచవటి" అనే ప్రదేశంలో నీవు ఉండుము అని అగస్త్యుడు చెప్పెను. పంచవటి అనగా మర్రి చెట్టు. మర్రిచెట్టు క్రింద నుండి వ్రేళ్ళు తన్నుకుని పై నుండి ఊడలు దిగి భూమిలోకి చొచ్చుకునిపోయి గట్టిగా నిలబడి యుంటుంది. అటులనే పంచేంద్రియాలు వాటిలోని వాసనాబలంతో బైటగల పంచ భూతముల ప్రకృతి బలంతో నిలద్రొక్కు కుని యుంటాయి. ఈ విధంగా యుండే పంచేంద్రియ కూటమే 'పంచవటి' గా పేర్కొన బడినది. సీత అనగా సాధకునిలోని ప్రకృతి, పంచేంద్రియ కూటమితో కలిసి ఇంద్రియ వ్యాపారాన్ని విజృం బింప చేసే పరిసరాలలో ఉండటాన్ని ఉబలాటపడుతుంది. అనగా సీత సంతోషిస్తుంది. అనే దానికి అంతరార్థం. అలాంటి పరిస్థితుల్లో సాధకుడు ఆ ప్రకృతిని ఇంద్రియవశం కానీయకుండా కాపాడు కొని తన వశంలో ఉంచుకోవడమనేది గొప్ప సాధన. ఆ సాధన వల్ల నీవు గొప్ప సిద్ధుడవౌ వతావు. అని సాధకునకు పరమాత్మ చేసే హెచ్చరికే రామునకు అగస్యుడు పంచవటిలో నివసించమని చెప్పడంలో అంతరార్థం. భగవత్సాక్షాత్కారానుభవం సంపూర్ణంగా శాశ్వతంగా కల్గడం అనేది ఒక్క ఇంద్రియ నిగ్రహ విజయంతో జరుగదు. ప్రకృతిని సంపూర్ణంగా వశీకరణం చేసుకున్నప్పుడే అది జరుగుతుంది. ఇంత వరకు జరిగిన భగవత్సాక్షాత్కారం తాత్కాలిక అనుభవమే. ఆ స్థితిలో ఇంద్రియ చంచలత్వం ఏ మాత్రం జరిగినా, ప్రకృతి తన స్వాధీనంలో నుండి ఏ మాత్రం తొలగినా జీవన్ముక్తి స్థితి కలుగదు. కావున ముక్తావస్థకు ముందే కలిగే సాక్షాత్కారాలు తాత్కాలికమైనవే. కావున వాటిని నమ్ముకొనకుండా సాధనను ఇంకా సాగించాలి. అనే అంతరార్థం బోధ పరచడమే అగస్త్యుడు రాముని పంచవటిలో యుండమని నిర్దేశించడం.

ధశవర్షఖండం : - అనగా పది ఇంద్రియాలను వర్షింపించి, ఓడించి, ద్రవింపచేయడం అని అర్థం. దశేంద్రియములను నిగ్రహించడమే జరిగింది. కాని, ఆ ఇంద్రియవ్యాపారములను ఆత్మస్వరూపంలో విలీనం చేయడం ఇంకా జరుగలేదు. కావున ఎంత ఇంద్రియ నిగ్రహం జరిగినా ప్రకృతి ఇంద్రియాలను ప్రేరేపింప చేయడానికే చూస్తుంది. కావున ఇంద్రియ వ్యాపారాన్ని రెచ్చగొట్టే పరిసరాల్లో తనలోని ఐహిక ప్రకృతిని విహరింపచేసి ఇంద్రియాలను రెచ్చగొట్టి సాధకుడు పైకి విజృంభించిన ఆ ఇంద్రియ వ్యాపారం ప్రకృతిని వశపరచుకోకుండా వుండేటట్లు చూచుకునే ఒక తీవ్ర మహాసాధనను ఇంకా చెయ్యవలసి యుంది. కావుననే గోదావరీ తీరంలో పంచవటిలో సీతను ఆనందించడమూ సీతను రాముడు (సాధకుడు) దశేంద్రియముల ప్రాబల్యం నుండి రక్షించుకోవడమూ జరగాలనీ అగస్త్యుడు పంచవటిని నివాసముగా నిర్దేశించాడు. అనగా పంచేంద్రియమును రెచ్చగొట్టే పరిసరాల్లో తనలోని ఐహిక ప్రకృతిని విహరింపచేసి సాధకుడు జాగరూకతతో ఆ ప్రకృతిని ఇంద్రియాలు వశం చేసుకోకుండా కాపాడుకుంటూ సాధన జరిపించాలని సాధకునకు ఆత్మ ప్రబోధం జరిగినది. త్వరలో నీవు రాజువు కాగలవు. నీవు సీతను రక్షించుకుంటావు. అన్న అగస్త్యుని మాటలకు అంతరార్థం నీవు సాధనలో తప్పక సిద్ధి పొందగలవు. జీవన్ముక్తి పొందగలవు. ప్రకృతిని శాశ్వతంగా వశపరుచుకుంటావు అని అంతరార్థం. అగస్త్యుడు తిరిగి యుద్ధకాండలో ఆఖరున వచ్చి రావణుని రాముడు వధించడానికి ఆదిత్య హృదయాన్ని ఉపదేశిస్తాడు. ఆదిత్య హృదయంలో భగవత్తత్వం సర్వ సంపూర్ణంగా వివరింపబడినది. ఇలాగున రెండుసార్లు రామాయణంలో వచ్చిన మహర్షులలో భరద్వాజ మహర్షి యొకడు. భరద్వాజుడు యోగమార్గాన్ని, అగస్త్యుడు జ్ఞానమార్గాన్ని చెప్పారు. సుతీక్ష్ణ మహర్షి కూడా రెండు మూడుసార్లు వస్తాడు. యోగజ్ఞానమార్గాలు సుతీక్ష్ణంగా మళ్ళీ మళ్ళీ జరిపించాలనడమే ఈ ముగ్గురి మహర్షుల పునఃపునఃప్రవేశంలో యున్న ముఖ్యోద్దేశ్యం. రామాయణంలో ఈ మూర్తి త్రయం యొక్క విలువ అనంతం. (ఇంకా ఉంది)

అరాచకాలు, అధికార దుర్వినియోగంతో గెలిచి...

నీతి, నిజాయితీ, ధర్మబద్ధమైన గెలుపు అని చెప్పుకోవడం హాస్యాస్పదం!

ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్ర విమర్శలు



గోకవరం, నవంబర్ 11 **(సత్య దీపిక ఉదయం విలేకరి)** : కార్పొరేషన్, మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ, పోలీసు కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ, నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటూ, పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా చేసి, చివరకు కౌంటింగ్ ప్రక్రియలో సైతం అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిన వారు.. ఇప్పుడు నీతి, నిజాయితీ, ధర్మబద్ధంగా విజయం సాధించామని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటం శెట్టి సూర్యచంద్ర తీవ్రంగా విమర్శించారు. అరాచకాలు, దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపిణీ వంటి అక్రమ మార్గాలతో సాధించిన విజయాన్ని ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించుకోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి సాధించిన విజయాన్ని ధర్మబద్ధమైన గెలుపుగా చెప్పుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే చెల్లిందని ఎద్దేవా చేశారు. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలో జడ్పీటీసీ ఎన్నికలపై మాట్లాడుతూ... తన భార్య శ్రీదేవిని ఓడించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌లు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి సాధించింది ఏమిటని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రశ్నించారు. 2024 ఎమ్మెల్యే ఎన్నికలలో కిర్లంపూడి మండలంలో జ్యోతుల నెహ్రూ గారు సుమారు17000 ఓట్ల ఆధిక్యంతో పోలిస్తే ప్రస్తుతం సాధించిన మెజారిటీ, రాజకీయంగా వారి పరిస్థితిని తెలియజేస్తోందని అన్నారు. 4,800 ఓట్ల మెజారిటీతో సరిపెట్టుకోవాల్సి రావడం, తెలుగుదేశం పార్టీ ప్రజాదరణ తగ్గుతోందనడానికి నిదర్శనమని, ఆ పార్టీ గ్రాఫ్ గణనీయంగా పడిపోయిందని సూర్యచంద్ర స్పష్టం చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభినందనలు... రాబోయే సర్పంచ్ ఎన్నికలే లక్ష్యం !

జగ్గంపేట నియోజకవర్గంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ పాటంశెట్టి సూర్యచంద్ర అభినందనలు తెలియజేశారు. ప్రతికూల పరిస్థితులు, అధికార పార్టీ ఒత్తిళ్లు, అనేక ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ఎన్నికల బరిలో నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తల పోరాట స్ఫూర్తిని అభినందించారు. తోట నరసింహం నాయకత్వంలో, జ్యోతుల చంటిబాబు సహకారంతో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, వార్డు మెంబర్లను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తాను నిరంతరం ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.

బండారును కలిసిన సంచలన విజేత పంజా దినేష్




నర్సాపురం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేకరి) - నరసాపురం పురపాలక సంఘ ఎన్నికల్లో 35వ వార్డు నుండి స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన కౌన్సిలర్ పంజా దినేష్, అయ్యప్ప స్వామి కార్యక్రమంలో తన మిత్రబృందంతో కలిసి నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. సంచలన విజయం. 2026 నరసాపురం మున్సిపల్ ఎన్నికల్లో 35వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన పంజా దినేష్, తన సమీప ప్రత్యర్థిపై 69 ఓట్ల మెజారిటీతో సంచలన విజయం సాధించారు పంజా దినేష్ మాట్లాడుతూ కేంద్రమంత్రి తో చర్చలు జరిపామని అండర్ గ్రౌండ్ ఫుట్‌పాత్ లేదా ఐదు మీటర్ల పొడవు తో వంతెన అనే విషయంపై బండారు మాధవ నాయుడుతో చర్చించారు ఈ కార్యక్రమంలో వర్మ. శ్రీరామ్. తదితర పంజా దినేష్ మిత్రబృందం ఉన్నారు.

కొత్తపల్లి పి.హెచ్.సిని సందర్శించిన డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ. డా.డి.వి.చలపతిరావు



గోకవరం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేకరి) - కొత్తపల్లి పి.హెచ్.సిని డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ. డా.డి.వి. చలపతిరావు సందర్శించారు.ఈ సందర్భగా కొత్తపల్లి నందు నిర్మాణములో వున్న పి .హెచ్.సి ని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి నందు మెయిన్ రోడ్ సమీపంలో నున్న హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి పలు సూచన లిచ్చారు.సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా వుండాలని మండలంలోని తుఫాన్ అనంతరం ప్రభుత్వ హాస్టల్స్‌లో హెల్త్ క్యాంప్స్ నిర్వహించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సి.సి ఎమ్.సుబ్రహ్మణ్యం హెల్త్ అసిస్టెంట్లు మట్టా శ్రీనివాస్,గండ్రేడ్డి వెంకట రమణ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివయ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం - స్వయంగా పాల్గొని ప్రతిష్ఠ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం విలేకరి): గోకవరం గ్రామంలోని పురాతన శ్రీ పార్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయం నందు గల కోనేరులో శివుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ స్వయంగా శివయ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 8:00 గంటలకు హోమంతో ప్రారంభమైన కార్యక్రమం, ఉదయం 10:14 గంటలకు శివ విగ్రహ ప్రతిష్ఠతో పూర్తయింది. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్నాల సూర్యప్రకాశరావు మాట్లాడుతూ "నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు కీ.శే. పట్నాల పాపారావు, పట్నాల ప్రభావతి, కీ.శే. శ్రీమతి పట్నాల పద్మావతి గార్ల జ్ఞాపకార్థం కోనేటిలో వారధి నిర్మించి శివ విగ్రహ ప్రతిష్ఠ చేసే అవకాశం నాకు ఇచ్చిన ఆ శివయ్యకు మనసారా నమస్కరిస్తున్నా. ఈ మహోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు , గోకవరం గ్రామ ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు" అని తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... "తల్లిదండ్రుల పేరుతో ఇంత గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టిన సూర్యప్రకాశరావు, రమా నాగలక్ష్మి దంపతులకు అభినందనలు. గోకవరం గ్రామానికి, నియోజకవర్గ ప్రజలందరికీ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నాల సూర్యప్రకాశరావు, రమా నాగలక్ష్మి దంపతులు, వారి కుమారుడు పట్నాల నాగేంద్ర, గోకవరం గ్రామ ప్రజలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ సూర్య ప్రకాష్ కన్ను మూత

కొంత కాలంగా అనారోగ్యం బాధ పడుతూ చికిత్సకై వెళ్లి ఆసుపత్రిలో మృతి - పలువురు జర్నలిస్ట్ లు, ప్రముఖులు సంతాపం





జంగారెడ్డిగూడెం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతి నిధి) – సీనియర్ జర్నలిస్ట్ బుట్టాయి గూడెం ప్రెస్ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు ఊబా సూర్య ప్రకాష్ (69)మృతి మీడియా కు క్రైస్తవ సంఘా నికి తీరని లోటు అని పలువురు అన్నారు. సూర్య ప్రకాష్ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ విజయ వాడ, వైజాగ్ తదితర ప్రాంతాల్లో చికిత్స పొందారు. ఆరోగ్యం కుదుట పడటం తో స్వగ్రామం బుట్టాయి గూడెం లోనే వుంటున్నారు. నెల రోజుల జరిగిన క్రితం బైపాస్ కూడా విజయ వంతం అయ్యిందని కుటుంబ సభ్యులు తెలిపారు అయితే అనుకోని విధంగా అనారోగ్యం పాలు కావడం తో విజయవాడ వద్ద తాడేపల్లి లోని ప్రముఖ హాస్పిటల్ లో చేర్పించారు. వెంటి లెటర్ పై కూడా చికిత్స అందించి నా కానీ ఆయన రికవరీ కాలేదు. దీనితో గత రాత్రి 10.30సమయం లో తుది శ్వాస విడిచి నట్టు ఆసుపత్రి వైద్యులు నిర్ధారణ చేశారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం బుట్టాయి గూడెం లో క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలు జరిగాయి. ఆయన కు భార్య పార్వతి వివాహహితు లైన ముగ్గురు కుమార్తెలున్నారు.కార్యక్రమం లో కుటుంబసభ్యులు చర్చి పెద్దలు సభ్యులు పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజోలు సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఐజీపీ అశోక్ కుమార్

నేర నియంత్రణ, సైబర్ అవగాహన, ఎన్నికల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం



రాజోలు, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – ఏలూరు రేంజ్ ఐజీపీ జి.వి.జి. అశోక్ కుమార్ ఐపీఎస్ బుధవారం రాజోలు సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, ఇతర పోలీస్ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు, శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను నియంత్రించాలని, ద్వారా పోగొట్టుకున్న మొబైళ్లను రికవరీ చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల వద్ద లైటింగ్, రేడియం స్టిక్కర్లు, స్పీడ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమైన జంక్షన్లు, జాతీయ నాయకుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహిం చేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, ఎస్ఐ సీఐ పుల్లారావు, రాజోలు సీఐ వి. సురేష్ బాబు, సంబంధిత ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు ఆహారం, పండ్లు పంపిణీ



అయినవిల్లి, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – ఇటీవల తిరుపతి దేవస్థానం కి చెందిన శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో గుండే కు శస్త్ర చికిత్స (ఓపెన్ సర్జరీ) చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యం తో ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న కే.జగన్నాధపురం మాజీ ఉప సర్పంచ్ అకుమర్తి దుర్గారావు (ఏడిఆర్) కుమార్తె చి"లాస్య బుధవారం పుట్టినరోజు సందర్భంగా అయినవిల్లి మండలం విలస గ్రామంలో ఉన్న లెప్పర్స్ హాస్పటిల్ లో ఉన్న పది మంది వృద్ధులకు వైఎస్ఆర్సీపీ అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆహారం మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ అకుమర్తి రమేష్, జిల్లా సోషల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద దుర్గారావు, వైఎస్ఆర్సీపీ కే.జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పితాని శ్రీదర్, గుత్తుల సత్యనారాయణ, నుకపెయ్యి మీరా సాహెబ్, నేదునూరి ధనరాజ్, ఉందుర్తి పండు,బీమవరపు రాజేష్, రాయి ధనరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఎమ్మెల్యే గిడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ నల్లా శ్రీధర్



అమలాపురం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – మున్సిపల్ చైర్మన్‌గా భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా నూతన చైర్మన్ నల్లా శ్రీధర్ గన్నవరం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నాయకులు గిడ్డి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన విజయానికి అందించిన సహకారం, ప్రోత్సాహానికి ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయంతో తన ఆనందాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్న నల్లా శ్రీధర్, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమలాపురం, పి.గన్నవరం ప్రాంతాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యా వికాసానికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యారంగ అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అన్నారు.జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యావ్యవస్థ బలోపేతానికి, ఉన్నత, సాంకేతిక విద్యాభివృద్ధికి ఆజాద్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయం ఆదర్శనీయమన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.సుబ్బారావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిసిన జ్యోతుల నవీన్



ఐ. పోలవరం, నవంబర్ 11 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముమళ్ళలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ముమ్మిడి వరం శాసనసభ్యులు దాట్ల సుబ్బ రాజుని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు అత్యధిక స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో, రాబోయే తాళ్లరేవు మండల పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై ఇరువురు నాయకులు చర్చిం చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద పాల్గొన్నారు.











SRI SAI VRUDDHA ASHRAMA WELFARE SOCIETY

జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో

విద్యా సంస్కరణలు

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి


11లో



మూసీకి కొత్త కళ..

యువతకు ఉపాధి బాట!

- త్వరలోనే మూసీ రివర్ ఫ్రంట్ పనుల ప్రారంభం
- పరిసర ప్రాంతాల్లో నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళిక
- స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు
- సీఎం రేవంత్ రెడ్డి


8లో



కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం సుప్రీంకోర్టులో గట్టిగా వాదించాలి!

- న్యాయమైన నీటి వాటా సాధనకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు సమర్థవంతమైన న్యాయపోరాటం
- సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని సూచన

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :
కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌తో వివాదం ఉన్న అన్ని అంశాలపై అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో కేసు విచారణకు రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి న్యాయ నిపుణులతో చర్చించారు. ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. డిండి,అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఏదుల నుంచి డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించాలని స్పష్టం చేశారు.ఈ రెండు పథకాలకు అవసరమైన 0.6 టీఎంసీల నీటిని నార్లపూర్ నుంచి ఏదుల వరకు తరలించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడ టన్నెల్, ఎక్కడ కాలువ అవసరమో గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముందుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించి, భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు.కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ , అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి , నీటిపారుదల సలహాదారు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



చిన్నారుల చేతుల్లో సెల్ ఫోన్.. భవిష్యత్తుపై ముప్పు!

అనారోగ్యం, అధ్యయనంలో వెనుకబాటు, మానసిక ఒత్తిడి

నేటి డిజిటల్ యుగంలో చిన్నారుల చేతుల్లో కూడా సెల్ ఫోన్ కనిపించడం సర్వసాధారణమైంది. అటల కోసం, వీడియల కోసం అనే పేరుతో మొదలైన ఫోన్ వినియోగం.. ఇప్పుడు చదువుకు బడులు, జీవితానికి ముప్పుగా మారుతోంది. చిన్న వయసులోనే సెల్ ఫోన్ అలవాటుతో పిల్లల ఆరోగ్యం, అభ్యాసం, మానసిక వికాసంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

ఎలాంటి నష్టాలు?
- కంటి చూపు తగ్గిపోవడం
- నిద్ర లేమి, అలసట
- అధ్యయనంలో వెనుకబాటు
- మానసిక ఒత్తిడి, చిరాకు
- సామాజిక దూరం
- శారీరక చలనం తగ్గడం
- వ్యసనంగా మారే ప్రమాదం

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
ఎక్కువసేపు సెల్ ఫోన్ వాడటం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, మెదడు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

చదువుపై ప్రతికూల ప్రభావం
ఫోన్ మోజులో పడి చదువులపై దృష్టి కేంద్రీకరించలేకపోవడంతో, భవిష్యత్తులో విద్యార్థులు వెనుకబడే ప్రమాదం ఉంది.


అతి వినియోగంతో మానసిక ఒత్తిడి


రాత్రుల్లో ఫోన్ వాడకం.. నిద్రలేమికి కారణం


సామాజిక దూరం పెరుగుతోంది

పరిష్కారం ఏంటి?
- ✔ చిన్నారులకు సెల్ ఫోన్ వాడకాన్ని పరిమితం చేయాలి.
- ✔ ఆటలు, క్రీడలు, పుస్తకాలపై ఆసక్తి పెంచాలి.
- ✔ తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలి.
- ✔ డిజిటల్ వ్యసనంపై అవగాహన కల్పించాలి.

పిల్లల భవిష్యత్తు కోసం.. సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచండి!

ఒకప్పుడు చిన్నారుల చేతుల్లో బొమ్మలు.. పుస్తకాలు.. ఆట వస్తువులు కనిపించేవి. స్నేహితులతో కలిసి వీధుల్లో ఆటలు, మైదానాల్లో పరుగులు, అమ్మమ్మ తాతయ్యల కథలతో బాల్యం ఆనందంగా సాగేది. కానీ నేటి ఆధునిక యుగంలో ఆ దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చిన్నారుల చేతుల్లో సెల్‌ఫోన్లు, కళ్ల ముందు మొబైల్ తెరలు, చెవుల్లో వీడియోల శబ్దాలు నిత్యకృత్యంగా మారాయి. పిల్లలు ఏడిస్తే ఫోన్.. అన్నం తినకపోతే ఫోన్.. అల్లరి చేస్తే ఫోన్.. ఇలా పిల్లలను బుజ్జగించేందుకు తల్లిదండ్రులే మొబైల్‌ను అలవాటు చేస్తున్నారు. క్షణిక ఉపశమనంగా మొదలైన ఈ అలవాటు క్రమంగా వారి ఆరోగ్యం, చదువు, ఆలోచనా శక్తి, సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపుతోంది. సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన చిన్నారులు దానికి బానిసలుగా మారుతున్నారా? ఆటపాటలతో సాగాల్సిన బాల్యం మొబైల్ తెరలకే పరిమితం కావాలా? పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది? ఈ అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

⇨9లో

ఐటీ, పారిశ్రామిక రంగాల్లో

ఆదిలాబాద్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

- ▶ రూ.57.85 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభం
- ▶ 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- ▶ త్వరలో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన
- ▶ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ▶ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





8లో

మరణించి కూడా ఇద్దరి జీవితాల్లో
వెలుగులు నింపిన ఆడెపు వజ్రమ్మ

బెల్లంపల్లి, నవంబర్ 11, సత్య దీపిక ఉదయం:

మరణించినా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపి ఆడెపు వజ్రమ్మ చిరస్మరణీయంగా నిలిచారని జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ అన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన నేత్రదాత కీ.శే. ఆడెపు వజ్రమ్మ సంస్మరణ సభను జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నేత్రదానం చేయడానికి ముందుకొచ్చిన వజ్రమ్మ కుటుంబ సభ్యులైన భర్త ఉప్పలయ్య, కుమారులు రాజు,రాయమల్లు,కుమార్తెరజిత, కోడళ్లు,అల్లుడు,మనుమలు, మనుమరాళ్లను సమితి సభ్యులు అభినందించారు.వారి మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కుటుంబంలో తీరని విషాదం నెలకొన్నప్పటికీ, పుట్టెడు దుఃఖంలో ఉన్న సమయంలోనూ మరణించిన తమ కుటుంబ సభ్యురాలి కళ్ల ద్వారా మరో ఇద్దరు అంధులకు చూపు లభించాలనే గొప్ప ఆలోచనతో నేత్రదానానికి అంగీకరించిన వజ్రమ్మ కుటుంబ సభ్యుల నిర్ణయం అభినందనీయమని అన్నారు.వారి త్యాగం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్వహించిన 26వ నేత్రదాన కార్యక్రమం ఇదని వెల్లడించారు.మరణం ప్రతి ఒక్కరికీ సహజమేనని,అయితే మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం నేత్రదానం ద్వారా లభిస్తుందని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలందరూ మూఢనమ్మకాలు, అపోహలను వీడి మరణానంతరం నేత్ర, అవయవ, శరీరదానాలకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మనిషి మరణించిన తర్వాత కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని, దానధర్మాల్లో నేత్రదానం అత్యంత గొప్ప మానవతా కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపల్లి విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి మరియు నేత్రదాన కమిటీ బాధ్యులు డోలి సుకుమార్, నేత్రదాత ఆడెపు వజ్రమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూసీకి కొత్త కళ.. యువతకు ఉపాధి బాట!

- త్వరలోనే మూసీ రివర్ ఫ్రంట్ పనుల ప్రారంభం - పరిసర ప్రాంతాల్లో నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళిక - స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు - సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాదు బ్యూరో,సత్యదీపిక ఉదయం :

మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు.మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.హైదరాబాద్ నగర గత వైభవాన్ని ముఖ్యమంత్రి వివరిస్తూ ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి పునరుద్ధరించడం కోసం అడుగులు వేశామని చెప్పారు. దేశ విదేశాల నుంచి సందర్శకులు వచ్చేలా రివర్ ఫ్రంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ శాఖ హైదరాబాద్ బంజారా భవన్‌లో బుధవారం నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పండిత్ నెహ్రూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ కాలంలోనే దేశంలో ఐఐటీల స్థాపనకు శ్రీకారం చుట్టబడిందని గుర్తుచేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ హయాంలోనే దేశంలో విద్యా విధానానికి రూపకల్పన చేసి, ప్రముఖ విద్యా సంస్థల స్థాపనకు పునాదులు వేశారని, తద్వారా దేశ కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించారని తెలిపారు.మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదని, ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోందని వివరిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలన్న లక్ష్యంతో ఐటీఐలను ప్రభుత్వం ఏటీసీలుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు.నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్ అనంతరం ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చేలా విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టామని తెలిపారు.మైనారిటీ యువకుల్లో స్కిల్స్ ఉన్నవారు చాలా మంది ఉన్నారని చెప్పారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుల పట్ల మక్కువ లేని వారికి స్కిల్స్ నేర్పించాలని లేదా వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు.బ్లూకాలర్ జాబ్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను గుర్తించే రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించామని తెలిపారు.దేశ జనాభాలో 15 శాతం ఉన్న మైనారిటీ వర్గాలు కూడా ప్రగతి సాధించినప్పుడే దేశం ముందడుగు వేస్తుందని వివరించారు. మైనారిటీల్లో పేదరికం తొలగించాలన్న ఉద్దేశంతో సచార్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టు చెప్పారు.చదువు విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. నిరుపేదల కోసం హైదరాబాద్‌లో ఒక లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం. శాంతి భద్రతలు, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. మీరాలం ట్యాంక్ మరో ఏడాది కాలంలో అత్యంత సుందరమైన ప్రదేశంగా రూపుదిద్దుకోబోతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, వి హనుమంతరావు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ , TGMREIS వైస్ చైర్మన్ & ప్రెసిడెంట్ ఫహీం ఖురేషీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ఆదిలాబాద్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం



▶ రూ.57.85 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభం ▶ 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ▶ త్వరలో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన ▶ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం ▶ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఆదిలాబాద్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసి, స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ.58.85 కోట్లతో నిర్మించిన నూతన ఐటీ టవర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిధుల కొరతతో నిలిచిపోయిన ఐటీ టవర్ నిర్మాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి పొందేలా ఐటీ సంస్థలను తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.ఐటీ టవర్‌లో టాస్క్ శిక్షణ కేంద్రం, ఇంక్యుబేషన్ హబ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీటీ డేటాలో 300 మంది, ఎన్ ల్యాబ్స్‌లో 250 మంది, వైడర్ సాఫ్ట్‌వేర్‌లో 20 సీట్లు, పోస్టిట్ ఏఐలో 50 మందికి ఉపాధి కల్పించేలా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయని వెల్లడించారు. స్థానిక యువతకు సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఆదిలాబాద్‌లో 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. తొలివిడతలో 2 వేల ఎకరాలు, రెండో విడతలో మరో వెయ్యి ఎకరాలు సేకరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, భూసేకరణ, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి త్వరలో శంకుస్థాపన చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సాంకేతిక, విధానపరమైన సమస్యలను పరిష్కరించి పరిశ్రమ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగాన్ని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, ఐటీ టవర్ ప్రారంభం జిల్లా యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. విమానాశ్రయం, జాతీయ రహదారులు, రైల్వే, సీసీఐ పునరుద్ధరణ వంటి ప్రాజెక్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఐటీ టవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో మరో ఐటీ టవర్ మంజూరు చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఆదివాసీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఐటీ, పారిశ్రామిక సంస్థల్లో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని, ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సెక్రటరీ లు అనుదీప్, శశాంక్, అదనపు కలెక్టర్లు ఎస్. రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఎస్పీ అఖిల్ మహాజన్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, ఐటీ శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.









మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

అదిలాబాదు ,నవంబర్11, సత్యదీపిక ఉదయం :

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు.




జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, ఎస్. రాజేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీఓ 76తో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర..

- అర్హులైన పేదలకు ఇంటి పట్టాల పంపిణీ.

బెల్లంపల్లి, నవంబర్ 11, సత్య దీపిక ఉదయం:

ఎన్నో ఏళ్లుగా సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటూ ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 76 ద్వారా మంజూరైన ఇంటి పట్టాలను బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా ఇంటి పట్టాలను అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేద కుటుంబాలకు జీఓ 76 ద్వారా పట్టాలు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇంటి స్థలాలపై హక్కులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ ఎల్. కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్, 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్‌తో పాటు పట్టణ కౌన్సిలర్లు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.

బెల్లంపల్లి, నవంబర్ 11, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలో ఎన్నో ఏళ్ల చరిత్ర, విశిష్టత కలిగిన శ్రీ పోచమ్మ దేవాలయ అభివృద్ధికి ముందడుగు పడింది. ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయడంతో పాటు, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో బెల్లంపల్లి ఎడ్యుకేషన్, కల్చరల్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు దంపతులతో కలిసి ఎమ్మెల్యే పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులతో చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే బెల్లంపల్లి బస్తీ ప్రాంతానికి కొత్త రూపు వస్తుందని, నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పంగా భారత్, పట్టణ మైనారిటీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్, పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ జాబి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగం కృష్ణ, ఏనుగు నరేష్ తదితరులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు డికొండ పద్మలత రాజలింగు, సిమ్రాన్ ఖలీమ్, ఈట కమల, బస్తీ నాయకులు ఈట రాకేష్, బడికల స్వామి పాల్గొన్నారు.





విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్

చేసిన సేవలు చిరస్మరణీయం

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల, నవంబర్ 11,సత్యదీపిక ఉదయం :

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మౌలానా అబుల్



కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులలో ఒకరని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన రంగాల అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగం పొందేందుకు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక సమానత్వానికి, దేశాభివృద్ధికి ప్రధాన సాధనమని ఆజాద్ భావించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెంటినరీ కాలనీలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, రామగిరి పోలీసుల సంయుక్త దాడి

- రూ.18,650 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం -- నలుగురు అరెస్ట్

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంటినరీ కాలనీలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది సంయుక్తంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 18,650 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురు నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు మరియు ఇతర వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. అక్రమంగా పేకాట ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



చిన్నారుల చేతుల్లో సెల్ ఫోన్.. భవిష్యత్తుపై ముప్పు!

అనారోగ్యం, అధ్యయనంలో వెనుకబాటు, మానసిక ఒత్తిడి

నేటి డిజిటల్ యుగంలో చిన్నారుల చేతుల్లో కూడా సెల్ ఫోన్ కనిపించడం సర్వసాధారణమైంది. అటల కోసం, వీడియల కోసం అనే పేరుతో మొదలైన ఫోన్ వినియోగం.. ఇప్పుడు చదువుకు బడులు, జీవితానికి ముప్పుగా మారుతోంది. చిన్న వయసులోనే సెల్ ఫోన్ అలవాటుతో పిల్లల ఆరోగ్యం, అభ్యాసం, మానసిక వికాసంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

ఎలాంటి నష్టాలు?
- కంటి చూపు తగ్గిపోవడం
- నిద్ర లేమి, అలసట
- అధ్యయనంలో వెనుకబాటు
- మానసిక ఒత్తిడి, చిరాకు
- సామాజిక దూరం
- శారీరక చలనం తగ్గడం
- వ్యసనంగా మారే ప్రమాదం

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

ఎక్కువసేపు సెల్ ఫోన్ వాడటం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, మెదడు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

చదువుపై ప్రతికూల ప్రభావం

ఫోన్ మోజులో పడి చదువులపై దృష్టి కేంద్రీకరించలేకపోవడంతో, భవిష్యత్తులో విద్యార్థులు వెనుకబడే ప్రమాదం ఉంది.

పరిష్కారం ఏంటి?
- ✔ చిన్నారులకు సెల్ ఫోన్ వాడకాన్ని పరిమితం చేయాలి.
- ✔ ఆటలు, క్రీడలు, పుస్తకాలపై ఆసక్తి పెంచాలి.
- ✔ తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలి.
- ✔ డిజిటల్ వ్యసనంపై అవగాహన కల్పించాలి.

అతి వినియోగంతో మానసిక ఒత్తిడి

రాత్రుల్లో ఫోన్ వాడకం.. నిద్రలేమికి కారణం

సామాజిక దూరం పెరుగుతోంది

పిల్లల భవిష్యత్తు కోసం.. సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచండి!

ప్రత్యేక కథనం:

ఒకప్పుడు చిన్నారుల ఆటపాటలతో కళకళలాడిన వీధులు, మైదానాలు నేడు నిశ్శబ్దంగా మారుతున్నాయి. స్నేహితులతో కలిసి ఆడుకోవాల్సిన వయస్సులో పిల్లలు సెల్‌ఫోన్ తెరలకు అతుక్కుపోతున్నారు. కార్టూన్లు, వీడియో గేమ్స్, యూట్యూబ్ వీడియోలు, సోషల్ మీడియా కంటెంట్‌తో గంటల తరబడి కాలక్షేపం చేస్తున్నారు. పిల్లలు అల్లరి చేయకుండా ఉంటారని, తమ పనులకు ఆటంకం కలగదని తల్లిదండ్రులే చిన్న వయస్సులో సెల్‌ఫోన్లు చేతికి అందిస్తున్నారు. ఇదే అలవాటు క్రమంగా వ్యసనంగా మారి చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపుతోంది.

ఒకప్పుడు చిన్నారుల చేతుల్లో బొమ్మలు.. పుస్తకాలు.. ఆట వస్తువులు కనిపించేవి. స్నేహితులతో కలిసి వీధుల్లో ఆటలు, మైదానాల్లో పరుగులు, అమ్మమ్మ తాతయ్యల కథలతో బాల్యం అనందంగా సాగేది. కానీ నేటి అధునిక యుగంలో ఆ దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చిన్నారుల చేతుల్లో సెల్‌ఫోన్లు, కళ్ల ముందు మొబైల్ తెరలు, చెవుల్లో వీడియోల శబ్దాలు నిత్యకృత్యంగా మారాయి. పిల్లలు ఏడిస్తే ఫోన్.. అన్నం తినకపోతే ఫోన్.. అల్లరి చేస్తే ఫోన్.. ఇలా పిల్లలను బుజ్జగించేందుకు తల్లిదండ్రులే మొబైల్‌ను అలవాటు చేస్తున్నారు. క్షణిక ఉపశమనంగా మొదలైన ఈ అలవాటు క్రమంగా వారి ఆరోగ్యం, చదువు, ఆలోచనా శక్తి, సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపుతోంది. సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన చిన్నారులు దానికి బానిసలుగా మారుతున్నారా? ఆటపాటలతో సాగాల్సిన బాల్యం మొబైల్ తెరలకే పరిమితం కావాలా? పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది? ఈ అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఆరోగ్యంపై ప్రభావం

అతిగా స్క్రీన్ చూడటం వల్ల కళ్ల అలసట, కళ్లు పొడిబారడం, తలనొప్పి వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఫోన్ వినియోగం నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. తగినంత నిద్ర లేకపోవడం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. శారీరక ఆటలు తగ్గిపోవడంతో బరువు పెరగడం, చురుకుదనం తగ్గడం వంటి సమస్యలూ తలెత్తవచ్చు.

చదువుపై ఏకాగ్రత కరువు

చదువుకోవాల్సిన సమయంలో ఫోన్‌లో వీడియోలు చూడటం, గేమ్స్ ఆడటానికి అలవాటు పడితే చదువుపై ఆసక్తి తగ్గే అవకాశం ఉంది. పుస్తక పఠనం, హోంవర్క్, సృజనాత్మక ఆలోచనలకు కేటాయించాల్సిన సమయం స్క్రీన్‌కే పరిమితమవుతోంది. ఫలితంగా చదువులో ఏకాగ్రత దెబ్బతినవచ్చు.

మానసిక ప్రవర్తనలో మార్పులు

ఫోన్ ఇవ్వకపోతే ఏడవడం, కోపగించుకోవడం, మొండితనం ప్రదర్శించడం వంటి ప్రవర్తనలు కొందరు పిల్లల్లో కనిపిస్తాయి. ఇతర పిల్లలతో కలవడం, మాట్లాడటం, ఆటల్లో పాల్గొనడం తగ్గవచ్చు. వయస్సుకు మించిన వీడియోలు, హింసాత్మక దృశ్యాలు, అనుచిత కంటెంట్ పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది.



తల్లిదండ్రులదే కీలక బాధ్యత

పిల్లలకు సెల్‌ఫోన్ పూర్తిగా దూరం చేయడం కంటే దాని వినియోగంపై నియంత్రణ అవసరం. వయస్సుకు తగిన పరిమితులు విధించాలి. భోజనం చేసే సమయంలో, పడుకునే ముందు ఫోన్లకు దూరంగా ఉంచాలి. పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడపాలి. ఆటలు, పుస్తక పఠనం, సంగీతం, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యక్రమాలపై ఆసక్తి పెంచాలి.


చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపుతోంది.

బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజానిది!

సాంకేతిక పరిజ్ఞానం పిల్లల అభివృద్ధికి ఉపయోగపడాలి తప్ప వారి బాల్యాన్ని హరించకూడదు. సెల్‌ఫోన్ అవసరమైన సాధనమే కానీ అది పిల్లల జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరకూడదు. చిన్నారుల చేతుల్లో ఫోన్లకు బదులుగా పుస్తకాలు, ఆట వస్తువులు ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలి. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నేటి నుంచే డిజిటల్ అలవాట్లపై అవగాహన కల్పించాలి.

తల్లిదండ్రులు పాటించాల్సిన 5 జాగ్రత్తలు
1. రెండేళ్లలోపు పిల్లలకు వీడియో కాల్స్ మినహా స్క్రీన్ వినియోగాన్ని వీలైనంత నివారించాలి.
2. 2--5 ఏళ్ల పిల్లలకు రోజుకు ఒక గంటకు మించకుండా, నాణ్యమైన కంటెంట్‌తో మాత్రమే స్క్రీన్ సమయం పరిమితం చేయాలి.
3. భోజనం, నిద్ర సమయాల్లో ఫోన్లకు దూరంగా ఉంచాలి.
4. రోజూ బయట ఆటలు, వ్యాయామం ప్రోత్సహించాలి.
5. తల్లిదండ్రులే ఫోన్ వినియోగంలో ఆదర్శంగా ఉండాలి.

విద్యతోనే జీవితంలో

ఉన్నత స్థాయి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

విద్యతోనే వ్యక్తి జీవితంలో సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతో తమ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేటలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ఆర్.సి.ఓ. శ్రీధర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రధానమంత్రి శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ప్రభుత్వ, గురుకుల పాఠశాలలలో మెరుగైన వసతుల కల్పనకు, విద్యా ప్రమాణాల పెంపుదల, విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధమిక ఇస్తుందని తెలిపారు. జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ఒక్కో పాఠశాలను సుమారు 200 కోట్ల



రూపాయల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని, ఈ పాఠశాలలలో ఒక్కొక్కటిలో సుమారు 2 వేల 600 మంది చొప్పున మొత్తం 7 వేల 800 మంది విద్యార్థులకు వసతి కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక భవనాలలో, అద్దె భవనాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కేటాయింపులో ప్రాధాన్యతనిచ్చి, విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యార్థులు తమ జీవితంలో విద్య ప్రాధాన్యతను గుర్తించాలని, ఆర్థికంగా ఎదగడానికి మూలధనం, భూమి వంటి ఆస్తులు ఒక మార్గమైతే, సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని తెలిపారు. విద్య ద్వారా అపారమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, అవకాశాలు లభిస్తాయని, పుట్టుకతోనే అన్ని సౌకర్యాలు కలిగిన వారితో సైతం పోటీపడి విజయం సాధించే శక్తిని విద్య అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై పూర్తి దృష్టి సారించాలని, విద్య మాత్రమే తమ జీవితాలను మార్చగలదనే విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు.



సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, భవిష్యత్తులో ఎదురయ్యే వివిధ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహదపడతాయని తెలిపారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు కేవలం పాల్గొనడానికే పరిమితం కాకుండా, సాధనలో నిబద్ధత, క్రమశిక్షణ, పరస్పర సమన్వయం ప్రదర్శించాలని సూచించారు. మార్చ్‌ఫాస్ట్‌లో కూడా ప్రతి విద్యార్థి ఒకే విధమైన అడుగులు వేస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఏదైనా పనిని శ్రద్ధగా, బాధ్యతగా నిర్వహిస్తున్నారనే అంశం వారి వ్యక్తిత్వాన్ని, అంకితభావాన్ని తెలియజేస్తుందని వివరించారు. ఉద్యోగ ఎంపికలు, పోటీ పరీక్షలు, ప్రైవేటు రంగాలలో అవకాశాలు పొందడంలో వ్యక్తుల క్రమశిక్షణ, చురుకుదనం, సమన్వయం, నేర్చుకోవాలనే ఆసక్తి, అంకితభావం కీలకమని తెలిపారు. విద్యార్థులు ఏ పని చేపట్టినా పూర్తి నిబద్ధతతో, కష్టపడి పనిచేస్తూ నిరంతరం సాధన చేసినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి డిప్యూటీ తహసిల్దార్ శ్రావణి తో కలిసి జి.ఓ. నంబర్ 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. జి.ఓ. నం. 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను



క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాభావంతో రైతాంగం విలవిల.. మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,సత్య దీపిక ఉదయం:

జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతోందని, రైతాంగాన్ని ఆదుకునేందుకు మంచిర్యాల జిల్లాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంటలు ఎండిపోయి, సాగునీటి వనరులు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు కోసం పెట్టిన పెట్టుబడులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోరుబావుల్లో నీటి లభ్యత క్షీణించడం, సాగునీరు అందక పంటలు దెబ్బతినడం వంటి సమస్యలు రైతాంగాన్ని వెంటాడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కరువు తీవ్రతను గుర్తించి జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, గ్రామాల వారీగా పంట నష్టం, తాగునీటి సమస్యలు, పశుగ్రాస కొరతపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. కరువు పరిస్థితులను కేవలం అధికారిక నివేదికలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని, వరి పంటకు ఎకరాకు రూ.30 వేల చొప్పున, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున, కూరగాయలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి రాకపోవడంతో ఆర్థికంగా కుదేలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు మేత కొరత ఏర్పడకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని కోరారు. కరువు పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులను విస్తరించి, అదనపు పనిదినాలు కల్పించాలని తెలిపారు. అదేవిధంగా కౌలు రైతుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బానేష్ కోరారు. భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులను గుర్తించి, వారికి కూడా పంట నష్టపరిహారం అందించాలని అన్నారు. భూమి యజమానులకే కాకుండా పంట సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రబీ సాగు సాధ్యం కాని ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరుబావుల వినియోగంలో రైతులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి ఆరుతడి పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర లభించని పక్షంలో ప్రభుత్వమే మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, బావులు, భూగర్భ



జలాలు, తాగు, సాగునీటి లభ్యతపై సమగ్ర వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిని సమీక్షించి, ముందుగా ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కరువు ప్రభావిత పేద కుటుంబాలు ఆహార భద్రత కోల్పోకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి, ప్రతి గ్రామంలో పంట నష్టం, తాగునీటి ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలని సూచించారు. జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని డిమాండ్ చేశారు. రైతులకు కేవలం హామీలు ఇవ్వడం కాకుండా ఆచరణలో ఆర్థిక సహాయం అందించాలని, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కరువు ప్రభావంతో గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా తక్షణమే ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని కొండు బానేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరాల ప్రహ్లాద్, ఎలిగేటి భీమేష్, ఎడ్ల బాపు, కమ్మరి చంద్రయ్య, గజ్జల వెంకన్న, కంబాల రాజం, మాడవిదొలత రావు, చెన్నూర్ శంకర్, ఎలగల సంపత్, అశోక్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితులలో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల , సత్యదీపిక ఉదయం :

ఎల్‌నినో పరిస్థితులలో బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో సమత రైస్ డిపోవారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ సదానందం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ



ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. బియ్యం బ్యాగ్‌ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 482 రూపాయలు, బి.పి.టి. పాత బియ్యం 1 వేయి 638 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 950 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 1 వేయి 976 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా



నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ లలో శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ రైస్ డిపో, దేవుడా రైస్ డిపో వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. కొత్త బియ్యం బ్యాగ్‌ను 1 వేయి 430 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1వేయి 612రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 898 రూపాయలు, హెచ్.ఎం.టి. పాత బియ్యం బస్తా 1 వేయి 976 రూపాయలు, జె.ఎస్.ఆర్. పాత బియ్యం 2వేల 28 రూపాయల చొప్పున నిర్ణీత గరిష్ట ధరలకు విక్రయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, భోజనం నాణ్యత, వంటశాల పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని



తెలిపారు. విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి జి.ఓ. నంబర్ 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు,భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. జి.ఓ.నం.58,59లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణపూర్ లో సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

- తొలి మ్యాచ్‌లో ఆర్జీ-1, ఆర్జీ-2 జట్టు విజయం.
- క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయి.
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,
నవంబర్ 11, సత్య దీపిక ఉదయం:

సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణపూర్ ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల ఉత్సాహం, అభిమానుల కేరింతల మధ్య ప్రారంభమైన ఈ పోటీలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ టోర్నమెంట్‌లో సింగరేణి సంస్థ పరిధిలోని వివిధ ఏరియాలకు చెందిన ఆరు జట్లు పాల్గొంటున్నాయి. మందమర్రి--బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మణుగూరు--ఇల్లందు, కొత్తగూడెం--కార్పొరేట్, ఆర్జీ-1--ఆర్జీ-2, ఆర్జీ-3--భూపాలపల్లి జట్లు ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటేందుకు సిద్ధమయ్యాయి. తొలిరోజు ఆర్జీ-1, ఆర్జీ-2 జట్టుతో ఆర్జీ-3, భూపాలపల్లి జట్టు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఆర్జీ-3, భూపాలపల్లి జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆర్జీ-3, భూపాలపల్లి



జట్టుపై ఆర్జీ-1, ఆర్జీ-2 జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనే ఉద్యోగులు సంస్థకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో సుమారు 45 వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, వారిలో దాదాపు 50 శాతం మంది యువత ఉండటం సంస్థకు గొప్ప బలమని అన్నారు. యువ ఉద్యోగులు క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రీడా మైదానంలో చూపించే ఉత్సాహం, పట్టుదల, సమష్టి కృషిని విధి నిర్వహణలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా గనుల్లో రక్షణ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సురక్షితమైన ఉత్పత్తి సాధనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకుని లాభాల బాటలో పయనించినప్పుడే ఇలాంటి క్రీడా సంబరాలను మరింత ఘనంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికై జాతీయ స్థాయిలో సింగరేణి కీర్తి ప్రతిష్ఠలను చాటాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏఐటీయూసీ నాయకులు ఇప్పకాయల లింగయ్య, డబ్ల్యూపీఎస్ అండ్ జి ఎ హానరబుల్ సెక్రటరీ కార్తీక్, సీనియర్ పీఓ సురేందర్, వివిధ ఏరియాల స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు సీహెచ్. అశోక్, ఎం. నరేందర్ రెడ్డి, పరస్ శ్రీనివాస్, మందమర్రి ఏరియా స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ, తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన రిఫరీలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన క్రీడాభిమానుల మధ్య పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.

రైతు గర్జన సభకు భారీగా తరలి వెళ్లిన రైతులు,బీఆర్ఎస్ నాయకులు

లోకేశ్వరం, సత్య దీపిక ఉదయం న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రం ఎన్టీఆర్ మినిస్టీడియంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ అధ్యక్షతన బుధవారం జరగిన రైతు గర్జన సభకు భారీ రైతులు,బిఆర్ఎస్ నాయకులు సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నెరవేర్చని హామీలు,రైతులు పడుతున్న తిప్పలు,పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత 10 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని తేడాలను ప్రజలు గమనిస్తున్నారని,రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అధికారం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, నాయకులు చిన్నారావు,సంటెన్నోళ్ల గంగాధర్,సుభాష్ రెడ్డి,రమేష్ రెడ్డి,మల్లేష్,ఆయాగ్రామాల కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

లోకేశ్వరం, సత్యదీపిక ఉదయం న్యూస్



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందిన ఘటన లోకేశ్వరం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. యజమాని షేక్ హైమద్ తెలిపిన వివరాల ప్రకారం... ఎప్పటిలాగే బుధవారం పశుగ్రాసం మేపేందుకు పంట పొలాల్లోకి తీసుకువెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మరణించిందని ఆవేదన వ్యక్తం చేశాడు.పశు వైద్యాధికారి ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించారు.ఎద్దు విలువ రూ...సుమారు 80,000/ ఉంటుందని సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూడాలని వేడుకున్నాడు.

పీఎం జన్మన్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కొలాం పీవీటీజీ కుటుంబాలను మోసం చేస్తున్న కాంట్రాక్టర్లు, దళారులపై చర్యలు తీసుకోవాలి- జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి- కొలం సేవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీడం అన్నిగా

కొమురంభీం ఆసిఫాబాద్ ,సత్యదీపిక ఉదయం :

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా కొలాం పీవీటీజీ తెగకు చెందిన సుమారు 156 కుటుంబాలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం జన్మన్ పథకం కింద ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేయాలనే లక్ష్యంతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని కొమురం భీం జిల్లా కొలం సేవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీడం అన్నిగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వాంకిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..




జిల్లాలోని కొలాం పీవీటీజీ కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద అనేక ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు.అయితే కొలాం గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు కాంట్రాక్టర్లు, దళారులు ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారని ఆరోపించారు. వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ, చిచ్చుపల్లి,పాఠాగూడా, దొడ్డిగూడ,సోనాపూర్, ఖిరిడి తదితర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తే ఎక్కడా ఆశించిన స్థాయిలో నాణ్యత కనిపించడం లేదని పేర్కొన్నారు. నాసిరకమైన సామగ్రితో ఇళ్లు నిర్మిస్తే అవి భవిష్యత్తులో ఎంతకాలం మన్నికగా ఉంటాయనే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొందన్నారు. పేద, ఆదివాసీ కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాల్సిన పథకంలో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం బాధాకరమని తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, నిర్మాణ నాణ్యతను తనిఖీ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు, దళారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి కొలాం పీవీటీజీ కుటుంబానికి నాణ్యమైన, పటిష్టమైన ఇల్లు నిర్మించి అందించాలని కొలం సేవ సంఘం తరఫున జిల్లా యంత్రాంగాన్ని సీడం అన్నిగా విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అదిలాబాదు,సత్యదీపిక ఉదయం : భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి రీసర్వే పురోగతిని సమీక్షించారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతగా ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని, ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి,లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని,రీసర్వే సమయంలో రైతులకు ముందస్తు సమాచారం అందించి,వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని,అభ్యంతరాలను స్వీకరించిపరిష్కరించాలని తెలిపారు.అసైన్డ్ భూముల పట్టాలు,భూముల విస్తీర్ణం, ప్రభుత్వ భూములు, గతంలో సేకరించిన భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.రాబోయే ఏడాదిన్నరలో మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీసర్వేలో అక్రమాలు, అవకతవకలకు పాల్పడే అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు,ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యా సంస్కరణలు - ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :



విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు నాణ్యమైన విద్యా బోధన ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.విద్యా శాఖపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. 12వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులో నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు.10వ తరగతి తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారని, అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని అన్నారు. 12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా తక్కువగా ఉంటోందన్నారు.దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమలు చేస్తున్నారని, విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ, రిటైర్‌మెంట్ బెనిఫిట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని, అవసరమైన భవనాలను పూర్తి వసతులతో నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాటి కోసం అవసరమైన నిధులు విడుదల చేస్తామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (YIIRS) నిర్మాణ పురోగతిపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమీక్షించారు. YIIRS నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు.యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు , పి.సుదర్శన్ రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి , విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలి - రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేసి, పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, సర్వే ఁ ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత శాఖల అధికారులతో భూ రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక అంశాలు, రైతుల స్పందన, సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూ యజమానికి వారి భూమిపై స్పష్టమైన హక్కులు, ఖచ్చితమైన సరిహద్దులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 10 వేల 954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో ఒక్కో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2 వేల 720 గ్రామాలలో రీసర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1 వేయి గ్రామాలలో సర్వే పనులు ప్రారంభం కాగా, 416 గ్రామాలలో సర్వే ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన గ్రామాలలో పనులను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు.



భూ రీసర్వే చేపట్టే సమయంలో పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, సెత్వార్, టిప్పన్, ఎఫ్.ఎం.బి., గ్రామ నక్షాలు, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం, సబ్ డివిజన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, రికార్డులలో ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులతో సరిపోల్చుకుంటూ సర్వే నిర్వహించాలని తెలిపారు. భూముల సరిహద్దులు, సర్వే నంబర్ల విభజనలు, విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి సంబంధిత ఆధారాలతో పరిశీలించాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. భూ రీసర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, రోవర్లు, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, క్యూ జి ఐ ఎస్ వంటి సాంకేతిక పద్ధతుల ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన భూముల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచాలని, భూముల విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్లు తదితర వివరాలను సాంకేతిక వ్యవస్థలలో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశంగా భూ యజమానులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వారి భూముల విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్లు, ఇతర వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. నోటీసులు సంబంధిత భూ యజమానులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను నిర్వహించాలని సూచించారు. భూ యజమానులకు తమ భూముల వివరాలపై ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించుకునే అవకాశం కల్పించాలన్నారు. రీసర్వేలో గుర్తించిన భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలపై రైతులు, భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి అభ్యంతరానికి సంబంధించిన వివరాలు, దరఖాస్తుదారుల వివరాలు, సంబంధిత సర్వే నంబర్లు, సమర్పించిన ఆధారాలు నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని తెలిపారు. అవసరమైన సందర్భాలలో పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నక్షాలు, ఇతర భూ పత్రాలను పరిశీలించి, సంబంధిత భూ యజమానుల వాదనలు విన్న అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సర్వే ఫలితాలతో ఏకీభవించని భూ యజమానులకు వర్తించే నిబంధనల ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశాన్ని తెలియజేయాలని తెలిపారు. అప్పీళ్లను సంబంధిత సమర్థ అధికారుల పరిధిలో స్వీకరించి, విచారణ నిర్వహించి, తగిన ఆధారాల ఆధారంగా పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభ్యంతరాలు, అప్పీళ్లను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ రీసర్వే కార్యక్రమంపై రైతులు, భూ యజమానులు, గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, రీసర్వే చేపట్టేందుకు గల కారణం, సర్వే విధానం, భూముల హద్దుల గుర్తింపు, నోటీసుల జారీ, అభ్యంతరాల సమర్పణ, అపిల్ విధానం అంశాలపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభలు, రైతు సమావేశాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలు, మైక్ ప్రకటనలు, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేయాలని సూచించారు. రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూముల సరిహద్దుల నిర్ధారణ, భవిష్యత్తులో భూ వివాదాల నివారణ, డిజిటల్ భూ రికార్డుల ప్రాధాన్యతపై రైతులకు వివరించాలని తెలిపారు. ప్రజలలో ఉన్న అపోహలు, సందేహాలను నివృత్తి చేసి, ప్రతి భూ యజమాని ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రీసర్వే పూర్తయిన గ్రామాలలో ప్రతి భూ కమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా భూదార్ నంబర్ కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణం, సంబంధిత రికార్డుల వివరాలను సమగ్రంగా నమోదు చేసి భూ భారతి పోర్టల్‌తో అనుసంధానం చేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, ముటేషన్ల సమయంలో భూ యజమానులకు ఎదురయ్యే సమస్యలను తగ్గించేలా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని రీసర్వే గ్రామాల వారీగా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), రాజస్వ మండల అధికారులు, సబ్ కలెక్టర్లు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో సర్వే ప్రారంభం, పూర్తయిన పనులు, నోటీసుల జారీ, అభ్యంతరాల స్వీకరణ, అప్పీళ్ల పరిష్కారం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సర్వే సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు, శిక్షణ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. భూ రీసర్వే అనేది కేవలం భూముల కొలతలకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ప్రతి భూ యజమానికి భద్రమైన హక్కులు కల్పించే కీలక కార్యక్రమమని, అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, సమన్వయంతో పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల విషయంలో ఎవరూ అనవసరంగా అభ్యంతరాలు వ్యక్తం చేయడం, లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించడం, స్థలాల వద్ద సమస్యలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడకుండా పర్యవేక్షించాలని తెలిపారు. భూ రీసర్వే నిర్వహించే సమయంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన వివరాలను సంబంధిత రికార్డులతో పరిశీలించాలని, ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు తలెత్తితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి కేటాయించిన స్థలాలలో ఇళ్ల నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో రీ సర్వే ప్రక్రియ నిమిత్తం అవసరమైన రోవర్లను అధికారులకు అందించి ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సర్వే & ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

అదిలాబాదు టౌన్,సత్యదీపిక ఉదయం :

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, ఎస్. రాజేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో తృతీయ స్థానం

... - దర్శకుడు నిప్పొత్తుల నాగరాజును సన్మానించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ షార్ట్ ఫిల్మ్ పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎంపిక చేసి పంపిన 'భరోసా' షార్ట్ ఫిల్మ్ తృతీయ స్థానం సాధించింది.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన నిప్పొత్తుల నాగరాజు దర్శకత్వంలో రూపొందించిన 'భరోసా' షార్ట్ ఫిల్మ్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం పట్ల రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా దర్శకుడు నిప్పొత్తుల నాగరాజును శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల నమ్మకం, భరోసాను మరింత పెంపొందించే విధంగా షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించాలని సీపీ సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేలా నాణ్యమైన షార్ట్ ఫిల్మ్‌లను ప్రొఫెషనల్ స్థాయిలో రూపొందించాలని తెలిపారు. నృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే చిత్రాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని సీపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలను రూపొందించి పోలీస్ శాఖకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని దర్శకుడు నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐబీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో తొలి స్వచ్ఛ నగరంగా

హైదరాబాద్

హైదరాబాద్ ,సత్యదీపిక ఉదయం :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో తెలంగాణ రాష్ట్రంలో తొలి స్వచ్ఛ నగరంగా గుర్తింపు పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి శ ఎ. రేవంత్ రెడ్డి అధికారులకు అభినందనలు తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి



వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు ఈ జాతీయ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం వంటి ప్రధాన అంశాల ప్రాతిపదికన GHMC ఈ పురస్కారానికి ఎంపికైంది.ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , HMDA కమిషనర్ ఆర్వీ కర్ణన్ , నవీణూ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా, నెట్‌జీరో సిటీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వివిధ ప్రమాణాల ఆధారంగా హైదరాబాద్‌కు ఈ గుర్తింపు లభించడం నగరానికి, రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.ఈ పురస్కారం సాధించడంలో GHMC అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం అంకితభావంతో చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. వారి సమష్టి కృషికి లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అభివర్ణించారు. హైదరాబాద్‌లో పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, పట్టణ పరిశుభ్రతను పెంపొందించడం, పచ్చదనాన్ని విస్తరించడం ద్వారా నగరాన్ని పరిశుభ్రమైన, పర్యావరణహితమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

కలెక్టరేట్లో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి




వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు లు పాల్గొన్నారు.ఈ జయంతి వేడుకలలో భాగంగా ముందుగా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశానికి మౌలానా తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలు అందించారని వివరించారు. విద్యాశాఖ మంత్రిగా విద్యారంగానికి ఆయన విశిష్ట సేవలు అందించారని వివరించారు. విద్యారంగం అభివృద్ధికి నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశ విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. మౌలానా అబుల్ కలాం వంటి మహనీయుల జయంతి వేడుక ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు.ఈ జయంతి వేడుకలలో డిఈఓ భోజన్న, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, మైనారిటీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు, గాలులకు కూలి ఇంటి పై కప్పు

తాళ్లపూడి, సత్యదీపిక ఉదయం:



తాళ్లపూడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ గాలుల కు ప్రక్కిలంక గ్రామంలోని గొల్ల సుజాత అనే పేద కుటుంభం ఉంటున్న బంగ్లా పెంకుటిల్లు పైకప్పు పూర్తిగా పాడైంది. భారీ వర్షానికి ఓ ప్రక్క ఇంటి చుట్టూ నీరు చేరి, మరొ ప్రక్క పైనుంచి వర్షం దంచి కోడుతుంటే ఇంట్లో నిలుచూనే పరిస్థితీ లేక రెండు రోజులు బిక్కు బిక్కు మంటూ భయంతో గడిపామని కుటుంబ సభ్యులు వాపోయారు. తమ ఇంటి సమస్య పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.



ర్యాగింగ్‌కు దూరంగా... డ్రగ్స్‌కు వ్యతిరేకంగా... క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సేవాభావంతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా
- వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు... ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలిచే మహోన్నత బాధ్యత

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :



గోదావరిఖనిలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(SIMS)లో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల వినియోగం మరియు సరఫరాపై ఉన్న చట్టపరమైన నిబంధనలు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ,వైద్య వృత్తి కేవలం ఉద్యోగం లేదా సాధారణ సేవ కాదని, ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలిచే అత్యంత బాధ్యతాయుతమైన, పవిత్రమైన వృత్తి అని అన్నారు. అందుకే ప్రజలు వైద్యులను ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని పేర్కొన్నారు.విద్యార్థులు తమ విద్యాభ్యాస సమయంలోనే క్రమశిక్షణ, మానవతా విలువలు, సేవాభావం, పరస్పర గౌరవం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సీపీ సూచించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదగడంతో పాటు మంచి వ్యక్తిగా, బాధ్యతాయుతమైన పౌరుడిగా సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.





ర్యాగింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలి

సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ తెల్లని యూనిఫాంలో క్రమశిక్షణతో, హుందాగా కనిపిస్తున్న వైద్య విద్యార్థులను అభినందించారు. ఇందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని, కళాశాల యాజమాన్యాన్ని కూడా అభినందించారు.విద్యార్థి దశలో ఏర్పడే మంచి స్నేహాలు, అనుబంధాలు జీవితాంతం గుర్తుండిపోతాయని అన్నారు. అయితే ర్యాగింగ్ పేరుతో జూనియర్ విద్యార్థులను అవమానించడం, భయపెట్టడం, వేధించడం లేదా మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. తాను బీహార్ నుంచి తమిళనాడులోని ఎన్ఐటీ తిరుచ్చిలో విద్యనభ్యసించేందుకు వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్న సీపీ, అక్కడ యాంటీ ర్యాగింగ్ కమిటీ హెడ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో విద్యార్థులు, అధ్యాపకుల సహకారంతో ర్యాగింగ్‌కు తావులేని సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించి ప్రతి విద్యార్థికి గౌరవప్రదమైన, భద్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది,సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు అందరిపైనా ఉందని సీపీ అన్నారు.

డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం

ర్యాగింగ్ కంటే డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమని సీపీ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు. ఒక్కసారి మాదకద్రవ్యాలకు బానిసైతే వాటి నుంచి బయటపడటం ఎంతో కష్టమవుతుందని, డ్రగ్స్ వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు.డీ-అడిక్షన్ సెంటర్లలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితులను పరిశీలిస్తే మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో అర్థమవుతుందని పేర్కొన్నారు.డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, తమ స్నేహితులు, సహ విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వారిని చైతన్యపరచాలని విద్యార్థులకు సూచించారు.గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, రవాణా, విక్రయాలకు సంబంధించి చట్టపరమైన చర్యలు మరియు కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, వ్యక్తిగత జీవితం, కుటుంబ సంబంధాలు, భవిష్యత్ కెరీర్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా హాస్టళ్లు, కళాశాల ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, సాధారణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని సీపీ సూచించారు.డ్రగ్స్ వినియోగం లేదా సరఫరాకు ఎలాంటి అవకాశం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు విషయంలో కళాశాల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కేవలం కొద్దిమంది విద్యార్థుల తప్పిదాల కారణంగా మొత్తం కళాశాల పేరు, ప్రతిష్ఠ దెబ్బతినకూడదని సీపీ అన్నారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్న ఈ సంస్థకు తగిన విధంగా విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాలకు గర్వకారణంగా నిలిచేలా కష్టపడి చదవాలని, తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యులుగా ఎదిగి, పేదలు, బలహీన వర్గాలు సహా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సేవలందిస్తూ మానవతా విలువలను చాటాలని సీపీ ఆకాంక్షించారు.

సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి .. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్

గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు సహాయం చేయాలని,వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తూ ప్రోత్సహించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ వేధింపులకు గురిచేయరాదని అన్నారు. కళాశాలలో ప్రతి విద్యార్థి ఎలాంటి భయం లేకుండా, సురక్షితమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా విద్యార్థులందరూ పరస్పరం గౌరవించుకుంటూ, ఒకరికొకరు సహకరించుకోవాలని, ముఖ్యంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. ప్రపంచంలో దేవుడిని రెండు రూపాల్లో భావిస్తారని, పరలోకంలో ఉండే దేవుడు కనిపించకపోయినా మన కళ్లముందు ప్రత్యక్షంగా కనిపించే దేవుళ్లు వైద్యులని ఏసీపీ పేర్కొన్నారు. దేవుడు ఎల్లప్పుడూ మంచి చేస్తూ ప్రతి ఒక్కరి మేలు కోరుకున్నట్లుగానే, వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ప్రిన్సిపాల్ దయాల్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ ఎస్ఐ రమేశ్,ఆర్ఎస్ఐ ప్రవీణ్, వన్‌టౌన్ ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్, ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు,వార్డెన్ డాక్టర్ ఓబులేష్, మెడికోలు,ఇతర పోలీసు అధికారులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో కూటమికి తప్పని కుంపటి

తాళ్లపూడి 11 నవంబర్ సత్యదీపిక ఉదయం:

తాళ్లపూడి మండలంలో జరిగే సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక కూటమిలో కుంపటి తప్పేటట్టులేదు. జరిగిన ఎం.పీ.టి.సి, జెడ్పి.టి.సి ఎన్నికలు మేండేట్ పై జరిగే ఎన్నికలు కావటం వల్ల కూటమి నాయకుల మధ్య సర్దుబాట్లు, అంగీకారాలు జరిగిన తరువాత ఎంపిటిసి లుగా కూటమి ఒక పార్టీకి అవకాశం ఇచ్చిన చోట సర్పంచి ఎన్నికలకు మరో పార్టీకి అవకాశం ఇవ్వాలన్నది జంటిల్ మాన్ ఒప్పందం. ఈ నేపథ్యంలోనే తాళ్లపూడి ఎంపిటిసి అభ్యర్థులను కూటమిలో జనసేన కి 3, బిజెపి కి 1 కేటాయించారు. జనసేన కి కేటాయించిన పెద్దేవం, అన్నదేవరపేట గ్రామాల్లో సర్పంచ్ స్థానాలులో టీడీపీకి సహకరించాలి. టీడీపీకి అవకాశం ఇచ్చినపలు చోట్ల తాడిపూడి, పెద్దేవం, వేగేశ్వరపురం, తాళ్లపూడి తదితర గ్రామాల్లో జనసేనకి అవకాశం ఇవ్వాలన్నది ఒక ఒప్పందం. కానీ ఎంపిటిసి ఎన్నికలు జరుగుతున్నప్పుడే సర్పంచ్ లుగా కూడా తామే వుంటామని జనసేన టీడీపీ ల నుండి వినిపించిన విషయం. దీనిలో భాగం



గానే పెద్దేవం, తాడిపూడి గ్రామాల్లో జనసేన, టీడీపీ వర్గాలు సర్పంచ్ పోటిల్లో ఉంటామన్న వాదన వినిపిస్తున్నాయి. సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక విషయంలో పెద్దేవంలో జనసేన, టీడీపీ మధ్య నెలకొన్న వివాదాన్ని సరి చేసేందుకు కొవ్వూరు నియోజకవర్గస్థాయి నాయకులు జొన్నలగడ్డ, టివి.ఆర్ లు పంచాయతీ నిర్వహించారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా కూటమి మిత్రత్వాన్ని నిలపాలని, నాయకులు ప్రయత్నించనున్నారు. కాగా జన సైనికులు తాడిపూడి, వేగేశ్వరపురం, పెద్దేవం, గ్రామాల్లో ముఖ్యంగా సర్పంచి అభ్యర్థులుగా పోటీకి అవకాశం కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చర్చలు పంచాయతీలు తేలకుంటే కూటమితో సంబంధం లేకుండా సర్పంచి పోటీల్లోకి దిగటానికి చాలా గ్రామాల్లో అవకాశాలు కనబడుతున్నాయి. ఈ నెల 13 న నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో సర్పంచి అభ్యర్థులు తేలాల్సిన అవసరం ఎంతైనా వుంది. మలకపల్లి, బల్లిపాడు, తిరుగుడుమెట్ట, ప్రక్కిలంక, గజ్జరం, పోచవరం గ్రామాల్లో రెండు ప్రధాన పార్టీల మధ్యే పోటీ వుండే అవకాశం వుంది. ప్రస్తుతం సయోధ్యలోనే ఉన్నట్టుగా వున్న ప్రాంతాల్లో కూడా రెబల్స్ వుండే అవకాశము లేకపోలేదు. ఎంపిటిసి లను సరి చేసిన నాయకులు ఈ ఎన్నికలు కూడా సజావుగానే జరిపించ వచ్చని చెప్పవచ్చు.

బాసర ఐఐఐటీ విద్యార్థులకు నిరంతరం సురక్షిత తాగునీరు అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం బాసర ఐఐఐటీ (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, క్యాంపస్‌లో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు ఎక్కడ కలుషితమవుతుందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటితో పాటు రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్ధరాత్రి గోదావరిఖనిలోని లాడ్జిలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, వన్‌టౌన్ పోలీసుల సంయుక్త దాడి

- 10 మంది పేకాట రాయుళ్లు అదుపులోకి...
రూ.1,36,130 నగదు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం

గోదావరిఖని ,సత్యదీపిక ఉదయం :

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ.బీ కాలనీలో ఉన్న వినాయక్ రెసిడెన్సీ లాడ్జిలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు



మంగళవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.1,36,130 నగదు,10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వ్యక్తుల వివరాలు:

1. ఎస్.ఎం.ఖాన్ 2. టి. నర్సింగరావు 3. పి.తిరుపతి 4. ఎం.కుమార్ 5. కె.కిరణ్ 6. వి.సతీష్ 7. ప్రవీణ్ 8. ఆర్.మణి 9. ఎస్.కె.భాషి 10. కె. రాజ్‌కుమార్ లు పట్టుబడిన 10 మంది వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు,సెల్‌ఫోన్లు మరియు ఇతర వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా పేకాట, జూదం నిర్వహించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.